జాతీయ తెలుగు దినపత్రిక

RNI - TGTEL/25/A0348

# సందేశ టైమ్స్

నిజం దాగదు – వార్త ఆగదు

తెలుగు పత్రికా రంగంలో నూతనంగా అడుగుపెట్టి విశేష ప్రజాదరణతో ముందుకు సాగుతున్న మన 'సందేశం టైమ్స్' తెలుగు దిన పత్రికలో పని చేయుటకు రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి స్టాఫ్ రిపోర్టర్స్ కావలెను. అలానే మండల స్థాయి రిపోర్టర్స్ కావలెను.కొత్త వారికి అవకాశం కలదు

ఎడిటర్ : 90520 45435

PUBLISHED: TG & AP | సంపుటి : 1 సంచిక: 147 | శుక్రవారం 24 అక్టోబరు– 2025 పేజీలు : 8 | వెల 2 /-

Published from :Adilabad, Bhadradri Kothagudem, Hanumakonda, Hyderabad, Jagtial, Jangaon, Jayashankar Bhupalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahbubnagar, Mancherial, Medak, Medchal-Malkajgiri, Mulugu, Nagarkurnool, Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Ranga Reddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal, and Yadadri Bhuvanagiri.

## ఏపీలో పరిశ్రమలపై సీఎం చంద్రబాబు ఫోకస్..

# అబుదాబిలో పారిశ్రామిక వేత్తలతో వరుస భేటీ

అమరావతి, అక్టోబరు 23(సందేశం టైమ్స్) : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు యూఏఈలో పర్యటిస్తున్నారు. ఈ మేరకు సీఎం చంద్రబాబు యూఏఈ పర్యటనలో బిజీ బిజీగా ఉన్నారు. తన పర్యటనలో భాగంగా రెండో రోజు అబుదాబీలో ముఖ్యమంత్రి చంద్రబాబు వరుసగా పారిశ్రామికవేత్తలతో సమావేశం అవుతున్నారు. అబుదాబీ చాంబర్ చైర్మన్ అహ్మద్ జాసిమ్ అల్ జాబీ, జీ–42 సీఈవో మాన్సూర్ అల్ మాన్సూరీతో భేటీ అయ్యారు. ఈ సమావేశాల్లో ఏపీకి కావాల్సిన పెట్టుబడులపై సీఎం చంద్రబాబు చర్చిస్తున్నారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ నుంచి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ దిశగా ఏపీ పయనిస్తోందని ఉద్ఘాటించారు సీఎం చంద్రబాబు.రాజధాని అమరావతిలో క్వాంటమ్ కంప్యూటింగ్ సేవలు జనవరి నుంచి అందుబాటులోకి వస్తాయని స్పష్టం చేశారు ముఖ్యమంత్రి చంద్రబాబు. ఏపీ రాజధాని అమరావతి కొత్త అవకాశాలకు, ఇన్నోవేషన్‌కు కేంద్రంగా ఉంటుందని వివరించారు. విశాఖపట్నంలో నవంబర్ 14, 15వ తేదీల్లో జరిగే భాగస్వామ్య సదస్సుకు రావాలని



ఈ సందర్భంగా వారిని సీఎం చంద్రబాబు ఆహ్వానించారు. ఈ నేపథ్యంలో ఏపీలో త్వరలో పర్యటిస్తామని, పెట్టుబడులపై ఆలోచన చేస్తామని పారిశ్రామిక ప్రతినిధులు చెప్పారు. అలాగే.. అబుదాబి నేషనల్ ఆయిల్ కంపెనీ ప్రతినిధులతోనూ సీఎం చంద్రబాబు భేటీ అయ్యారు. భారతదేశంలో తమ వ్యాపారాన్ని విస్తరించేందుకు ఆసక్తి చూపించారు ఏడీఎన్ఓసీ ప్రతినిధులు. ఆంధ్రప్రదేశ్‌లో ఇంధన రంగంలో ఉన్న పెట్టుబడి అవకాశాలను వారికి వివరించారు సీఎం.

## భారీ వర్షాలు..

# అత్యవసర నిధుల మంజూరుకు సీఎం ఆదేశం



అమరావతి, అక్టోబరు 23(సందేశం టైమ్స్) : దుబాయ్ పర్యటనలో బిజీబిజీగా ఉన్నప్పటికీ రాష్ట్రంలో వర్ష ప్రభావ పరిస్థితులపై ఎప్పటికప్పుడు ఆరా తీస్తున్నారు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు . తాజాగా రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలపై దుబాయ్ నుంచి అధికారులతో మరోమారు సీఎం టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. తీసుకోవాల్సిన చర్యలపై మంత్రులు, సీఎస్, జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో మాట్లాడారు. వర్ష ప్రభావిత నెల్లూరు, ప్రకాశం, కడప, తిరుపతి, అన్నమయ్య జిల్లాల పరిస్థితిపై ఆయా జిల్లాల కలెక్టర్లు, ఆర్టీజీఎస్ అధికారులతో ముఖ్యమంత్రి చర్చించారు. నెల్లూరు, చిత్తూరు, ప్రకాశం జిల్లాలకు రూ.2 కోట్ల చొప్పున, మిగతా వర్ష ప్రభావిత జిల్లాలకు రూ.1 కోటి చొప్పున అత్యవసర నిధుల మంజూరుకు సీఎం ఆదేశాలు జారీ చేశారు.వర్ష ప్రభావిత ప్రాంతాల్లో ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలను పంపాలని సూచనలు చేశారు. ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చర్యలు చేపట్టాలని తెలిపారు. రెవెన్యూ, డిజాస్టర్, పోలీస్, ఇరిగేషన్, మున్సిపల్, ఆర్ అండ్ బి విద్యుత్ శాఖలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు సీఎం. లోతట్టు ప్రాంతాల్లోని వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. రిలీఫ్ కేంద్రాల్లో బాధితులకు నాణ్యమైన ఆహారం, పిల్లలకు పాలు అందించాలని అధికారులకు సీఎం చంద్రబాబు సూచించారు.

# మత్స్యకారులను క్షేమంగా తీసుకువస్తాం:

## రామ్మోహన్ నాయుడు



విజయనగరం,అక్టోబరు 23 (సందేశం టైమ్స్) : బంగ్లాదేశ్ నేవీ సిబ్బందికి పట్టుబడిన ఎనిమిది మంది జిల్లా మత్స్యకారుల ఘటనపై కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు గురువారం ప్రకటన విడుదల చేశారు. బాధిత కుటుంబాలకు పూర్తి భరోసా కల్పిస్తున్నామని పేర్కొన్నారు. జిల్లాకు చెందిన మత్స్యకారులను క్షేమంగా తీసుకువస్తామని హామీ ఇచ్చారు. ఇప్పటికే విదేశాంగ శాఖ మంత్రితో సంప్రదింపులు జరిపామని పేర్కొన్నారు. బంగ్లాదేశ్ ఎంబసీతో నిరంతర సంప్రదింపులు, నిశిత పరిశీలన చేస్తున్నామని తెలిపారు. సముద్ర భద్రత, చట్టం, రక్షణ వ్యవహారాలు చూసే కోస్ట్ గార్డ్ వ్యవస్థతో ఈ సమస్యపై మాట్లాడామని రామ్మోహన్ నాయుడు లేఖలో వివరించారు. బంగ్లాదేశ్ కోస్టు గార్డుల చెరలో విజయనగరం జిల్లాకు చెందిన 8 మంది మత్స్యకారులు చిక్కుకున్నారు. పూసపాటిరేగ మండలం తిప్పలవలస, భోగాపురం మండలంలోని కొండ్రాజుపాలెం గ్రామాలకు చెందిన వీరు బ్రతుకుదెరువు కోసం వైజాగ్ కు వలస వెళ్లారు. సముద్రంలో చేపల వేట కొనసాగిస్తూ అక్కడే జీవనం సాగిస్తున్నారు. ఈ నెల 13న విశాఖ చేపలరేవు నుంచి మరబోటు పై సముద్రంలోకి వేటకు వెళ్లారు. ఈ నెల 14న అర్ధరాత్రి 2 గంటల సమయంలో వారు దారితప్పి బంగ్లాదేశ్ కోస్టు గార్డ్ పరిధిలోకి ప్రవేశించారు.

# పీపీపీ మోడ్ అంటే అమ్మడం కాదు..


## వైసీపీపై రఘురామ సెటైర్లు



విశాఖపట్నం,అక్టోబరు 23(సందేశం టైమ్స్) : విశాఖపట్నానికి డేటా సెంటర్ రావడం వల్ల ఎంతోమందికి ఉపాధి కలుగుతోందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణం రాజు వ్యాఖ్యానించారు. గూగుల్ డేటా సెంటర్‌తో ఏపీకి బూస్టప్ వస్తోందని చెప్పుకొచ్చారు. ఈ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వల్ల లక్షకు పైగా ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉందని తెలిపారు. విశాఖ డేటా సెంటర్ కారణంగా.. ఏపీకి పలు ఏఐ, ఐటీ ఆధారిత పరిశ్రమలు రావడం ఖాయమని ఉద్ఘాటించారు రఘురామ.ఇవాళ(గురువారం) విశాఖపట్నంలో రఘురామ పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. డేటా సెంటర్‌తో మంచి జరుగకపోతే అంత గొంతు ఎందుకు చించుకుంటారు..? అని ప్రశ్నించారు. మెడికల్ కళాశాలల అంశంపై మంత్రి సత్యకుమార్ చాలా క్లారిటీ ఇచ్చారని గుర్తుచేశారు. పీపీపీ మోడ్ అంటే అమ్మడం కాదని.. 30 సంవత్సరాల తర్వాత ఇవి ప్రభుత్వపరం అవుతాయని స్పష్టం చేశారు రఘురామ.

# కత్తులు పట్టేవాడికి కంప్యూటర్ ఏం తెలుసు..

## జగన్‌పై ఎంపీ ఫైర్



విశాఖపట్నం,అక్టోబరు 23(సందేశం టైమ్స్) : మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. పులివెందుల ఎమ్మెల్యే స్క్రిప్ట్ ప్రసంగం చూశామని... అన్నీ అవస్తవాలే మాట్లాడారని వ్యాఖ్యలు చేశారు. ఏపీ ప్రజలతో పాటు దేశవిదేశాల్లో ఉన్న వారు తలదించుకునేలా ఆయన వ్యాఖ్యలు ఉన్నాయన్నారు. జగన్ ఆన్‌పార్లమెంటరీ మాటలు మాట్లాడారని.. ఆ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. విశాఖలో డేటా సెంటర్‌పై ఆయన వ్యాఖ్యలు అనుచితంగా ఉన్నాయని మండిపడ్డారు. కత్తులు పట్టుకున్నవాడికి... కంప్యూటర్ కోసం ఏమి తెలుసని ప్రశ్నించారు. 'డేటా సెంటర్‌కు మీరు శంకుస్థాపన చేస్తే... మీరు అధికారంలో ఉన్నప్పుడు ఎందుకు పూర్తి చేయలేదు' అని ఎంపీ నిలదీశారు.

## ఏపీవాసులకు గుడ్‌న్యూస్..

# రూ.8 వేలకే విజయవాడ–సింగపూర్ ఫ్లైట్ సర్వీసులు!




ఇంటర్నెట్ డెస్క్, అక్టోబరు 23 (సందేశం టైమ్స్) :విమాన ప్రయాణాలు చేసే ఆంధ్రప్రదేశ్ ప్రజలకు గుడ్ న్యూస్. విజయవాడ–సింగపూర్ మార్గంలో నవంబర్ 15 నుంచి ఇండిగో సంస్థ తన కొత్త ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్ట్ సర్వీసును ప్రారంభించనుంది. ఈ సర్వీస్ మొదలైతే విజయవాడ నుంచి సింగపూర్ వెళ్లాలనుకునే ప్రయాణికులకు ఊరట లభించనుంది. హైదరాబాద్? లేదా చెన్నై మీదుగా వెళ్లాల్సిన అవసరం లేకుండా విజయవాడ నుంచే డైరెక్ట్ గా ప్రయాణించవచ్చు. ఇక ఫ్లైట్ టికెట్ ధర కేవలం రూ.8 వేలు మాత్రమే కావడం విశేషం. సాధారణంగా సింగపూర్ కు ప్రయాణించాలంటే.. కనీసం రూ.15 నుంచి 20 వేలు వరకు ఖర్చవుతుంది. ఈ సర్వీసుతో కేవలం రూ.8 వేలకు ప్రయాణం అందుబాటులో ఉంటుంది. సింగపూర్ నుంచి బయలుదేరే విమానం ఉదయం 7.45 గంటలకు విజయవాడ ఇంటర్నేషనర్ ఎయిర్ పోర్ట్ కు చేరుకుంటుందని ఇండిగో సంస్థ తెలిపింది. తిరిగి ఇక్కడి నుంచి ఉదయం 10.05 గంటలకు బయలుదేరి మధ్యాహ్నం 2.05 గంటలకు సింగపూర్ చాంగి విమానాశ్రయానికి చేరుకుంటుందని వివరించింది. సుమారు నాలుగు గంటలు ప్రయాణం చేయాల్సి ఉంటుందని తెలిపింది. విజయవాడ నుంచి ప్రయాణం.. అందులోనూ సౌకర్యవంతమైన సమయాలు, తక్కువ టికెట్ ధర కావడంతో వ్యాపారవేత్తలు, పర్యాటకులు, విద్యార్థులు అందరికీ ఈ మార్గం అనుకూలంగా మారనుంది. వారికి మూడు రోజులు (మంగళవారం, గురువారం, శనివారం) ఈ సర్వీసులు అందుబాటులో ఉండనున్నాయి. 180 నుంచి 230 సీట్లు కలిగిన ఇండిగో బోయింగ్ ఫ్లైట్ లతో సర్వీసులు నడువనున్నాయి. తొలుత వారానికి మూడు సార్లు మాత్రమే నడపాలని నిర్ణయించారు. ప్రయాణికుల నుంచి డిమాండ్ పెరిగితే రోజువారీ సర్వీసు నడిచేవిధంగా చర్యలు తీసుకుంటామని సంస్థ సిబ్బంది తెలిపారు.

## పలు పోలీస్ స్టేషన్లలో

# విశాఖ డీఐజీ తనిఖీలు



అమరావతి, అక్టోబరు 23(సందేశం టైమ్స్) : వార్షిక తనిఖీల్లో భాగంగా శ్రీకాకుళం జిల్లాలో పలు పోలీస్ స్టేషన్లను విశాఖ డీఐజీ గోపీనాథ్ జెట్టి తనిఖీలు చేశారు. పీఎస్ లలో కేసుల పురోగతి, సిబ్బంది పనితీరుపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. వార్షిక తనిఖీల్లో భాగంగా పోలీస్ స్టేషన్ లో ఇన్స్పెక్షన్ చేసామని చెప్పారు. ప్రాపర్టీ అఫెన్సస్ ఎక్కువగా ఉన్నాయని.. వాటిలో పురోగతి ఆశించిన మేర లేదని చెప్పారు. పోక్సో చట్టాలపై విద్యా సంస్థల్లో అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. మిగతా శాఖలతో కలిసి మరింత అవగాహన కల్పిస్తామని చెప్పారు. సైబర్ క్రైం పై ప్రత్యేక దృష్టి సారిస్తామన్న ఆయన.. సోషల్ మీడియా పోస్టులపై నిఘా పెడతామని చెప్పారు. ఫేక్ ఐడీలతో ఇతరులకు ఇబ్బంది కలిగించే పోస్టులు పెడితే చర్యలు తప్పవన్నారు.

# దొంగిలించిన సెల్‌ఫోన్లను 24 గంటల్లో రికవరీ

## సూపర్డెంట్ డాక్టర్ కీ కృతజ్ఞతలు తెలియజేసిన బాధితులు




సందేశం టైమ్స్, సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 23: నారాయణఖేడ్ ప్రభుత్వ ఆసుపత్రిలో చోటుచేసుకున్న సెల్‌ఫోన్ దొంగతన ఘటనను 24 గంటల్లోనే పరిష్కరించి, బాధితుల సెల్‌ఫోన్లను తిరిగి అందజేయడంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రమేష్ సార్ కీలకపాత్ర పోషించారు.

నారాయణఖేడ్ మండలం జూకల్ గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్టు జి. విట్టల్ కొద్ది రోజులుగా ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఆయనతో పాటు గుత్తి గ్రామానికి చెందిన గిరిజన యువకుడు జరముతో, నాగిరెడ్డి గ్రామానికి చెందిన ఒక మహిళ కూడా అదే ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. రాత్రి సమయంలో గుర్తుతెలియని యువకుడు పేషెంట్‌లాగా వేషం వేసి, చేతికి తెల్లపట్టి కట్టుకుని వార్డుల్లో తిరుగుతూ ముగ్గురి సెల్‌ఫోన్లను దొంగిలించాడు. ఉదయం నాలుగు గంటల ప్రాంతంలో ఫోన్లు కనిపించకపోవడంతో బాధితులు భయాందోళనకు గురై, వెంటనే నర్సులకు మరియు సెక్యూరిటీ సిబ్బందికి సమాచారం ఇచ్చారు. ఈ విషయం ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రమేష్ దృష్టికి తీసుకువెళ్లగా, ఆయన వెంటనే స్పందించి రాత్రి డ్యూటీలో ఉన్న సిబ్బందిని పిలిపించి వివరాలు తెలుసుకున్నారు. సీసీ కెమెరా ఫుటేజ్‌ను పరిశీలించగా దొంగ స్పష్టంగా కనిపించడంతో, డాక్టర్ రమేష్ సూచనలతో పోలీసులు చర్యలు ప్రారంభించారు. ఎస్సై శ్రీశైలం, కానిస్టేబుల్ యాదయ్య ఆధ్వర్యంలో పోలీసులు ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి దొంగను పట్టుకున్నారు. కౌన్సెలింగ్ సమయంలో దొంగ రెండు సెల్‌ఫోన్లు దొంగిలించినట్లు అంగీకరించగా, పోలీసులు వాటిని రికవరీ చేసి ఆసుపత్రి సిబ్బంది ఆనంద్‌కుమార్ ద్వారా బాధితులకు తిరిగి అందజేశారు. దీనిపై సీనియర్ జర్నలిస్టు విట్టల్‌తో పాటు బాధితులు, ఆసుపత్రిలోని నాలుగో వార్డులోని రోగులు డాక్టర్ రమేష్, పోలీసు సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఇకముందు ప్రభుత్వ ఆసుపత్రి పరిధిలో ఇలాంటి సంఘటనలు జరగకుండా రాత్రి పూట భద్రతను మరింత కట్టుదిట్టం చేస్తామని, రోగులు భయపడకుండా రావచ్చని డాక్టర్ రమేష్ భరోసా ఇచ్చారు.

# నియోజకవర్గంలోని ప్రతి సమస్యకు పరిష్కారం చూపుతాం ఎమ్మెల్యే గద్దె



విజయవాడ, అక్టోబర్ 23(సందేశం టైమ్స్) : తూర్పు నియోజకవర్గంలోని ప్రతి సమస్యను పరిష్కరించే దిశగా తమ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ చెప్పారు. గురువారం ఉదయం తూర్పు నియోజకవర్గ పరిధిలోని 3వ డివిజన్ ఇఎస్ఐ హాస్పిటల్ పరిసర ప్రాంతాలో ఎమ్మెల్యే గద్దె రామమోహన్ పర్యటించారు. అక్కడి స్థానికులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం డివిజన్‌లో రూ.30 లక్షల అంచనా వ్యయంతో చేపట్టిన కల్వర్టు నిర్మాణ పనులను, 12వ సచివాలయం దగ్గర రోడ్డు, డ్రైనేజీ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే గద్దె రామమోహన్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గద్దె రామమోహన్ మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రతి సమస్యనూ పరిష్కారం చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఇప్పటికే నియోజకవర్గంలోని పలు డివిజన్లలో రహదారుల పునర్నిర్మాణం చేసినట్లు పేర్కొన్నారు. రహదారుల నిర్మాణంతో పాటుగా మురుగునీటి కాలవల నిర్మాణం, భూగర్భ డ్రైనేజీ, తాగునీటి సదుపాయాలను కల్పించామని చెప్పారు. కొండ ప్రాంతాల్లో తాగునీటి సరఫరా వ్యవస్థను మెరుగు పరిచామన్నారు. ఈ కార్యక్రమంలో తాడి బాబూరావు, గుత్తికొండ కృష్ణమోహన్, జంగం సునీల్, తూమాటి ప్రేమ్‌నాథ్, గద్దె రమేష్, యలమంచిలి పండు, బండి కొమలి, దాసరి గాబ్రియేల్, ముసునూరి నరేంద్ర, రాగాని సాయి, దశరథరామయ్య, గుంజి ఏసు, గల్లా రవి, ఈఈ సామ్రాజ్యం, ఏఈ దీక్షిత్ తదితరులు పాల్గొన్నారు.

# బోరంచ గ్రామలో శ్రీ నల్ల పోచమ్మ అమ్మవారి ని యాదవ సంఘం అధ్యక్షుడు అంజన్న యాదవ్ దర్శించుకున్నారు



సందేశం టైమ్స్:సంగారెడ్డి జిల్లా ప్రతినిధి 23అక్టోబర్ సంగారెడ్డి జిల్లా మనూర్ మండలం బోరంచ గ్రామం మాజీరా నది ఒడ్డున వెలసిన శ్రీ నల్ల పోచమ్మ అమ్మవారి ని  జగదిరిగుట్ట రాధకృష్ణ కురుమ యాదవ సంఘం అధ్యక్షుడు అంజన్న యాదవ్ మరియు సంఘం సభ్యులు శ్రీ నల్ల పోచమ్మ తల్లి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు సిద్దు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అమ్మవారి ఆశీర్వాదాలను అందజేశారు. సంఘం అధ్యక్షుడు అంజన్న యాదవ్ మాట్లాడుతూ, ‘‘అమ్మవారి దయతో మా సంఘం సభ్యులు సుఖసంతోషాలతో ఉండాలని ప్రార్థించాము’’ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు, గ్రామ పెద్దలు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# టీటీడీ భగవద్గీత శ్లోక కంఠస్థ పోటీల కరపత్రాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే గళ్ళా



గుంటూరు, అక్టోబర్ 23 (సందేశం టైమ్స్) : : తిరుమల తిరుపతి దేవస్థానములు మరియు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఉమ్మడి గుంటూరు జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించబోయే భగవద్గీత శ్లోక కంఠస్థ పోటీలు వివరాలను ప్రకటిస్తూ, రూపొందించిన కరపత్రాన్ని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గల్లా మాధవి మాట్లాడుతూ...భగవద్గీత మనిషి జీవితానికి మార్గదర్శక గ్రంథం. ఇటువంటి పోటీలు యువతలో సత్ప్రేరణ కలిగించడమే కాకుండా, ధర్మం, నైతిక విలువల పట్ల అవగాహన పెంపొందిస్తాయి” అని తెలిపారు.

# గురుకులాల్లో ప్రకృతి సాగు... పోషకాలతో ఆరోగ్యం బాగు జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ వినూత్న ఆలోచన



1. ప్రయోగాత్మకంగా వెజిటబుల్ ఏటీఎం, కిచెన్ గార్డెన్ల ఏర్పాటు
2. కృష్ణారావు పాలెం గురుకులం, ఏ.కొండూరు ధాన్యం సేకరణ కేంద్రం పరిశీలన
3. ధాన్యం సేకరణ షెడ్యూల్ కు  7337559375 వాట్సాప్ నెంబర్

ఎన్టీఆర్ జిల్లా, అక్టోబర్ 23 (సందేశం టైమ్స్) :గురుకుల విద్యార్థుల కు పోషకాలతో కూడిన ఆహారం అందించడానికి, పంట ద్వారా ఆదాయం ఆర్జించడానికి కిచెన్ గార్డెన్, వెజిటబుల్ ఎటిఎం దోహదం చేస్తాయని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ అన్నారు. గురువారం ఏ. కొండూరు మండలంలో  కలెక్టర్ పర్యటించారు. కృష్ణారావు పాలెం లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులం, రామన్నపాలెంలో ప్రకృతి వ్యవసాయ పొలాలు, ఏ.కొండూరులో రైస్ మిల్లు, ధాన్యం సేకరణ కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ మాట్లాడుతూ.... జిల్లాలోని 12 గురుకులాలలో ఏడు గురుకులాలను ప్రకృతి సాగుకు అనుకూలమని గుర్తించామని, వీటిలో నాలుగు గురుకులాల్లో ప్రకృతి సాగు ప్రారంభించామని చెప్పారు. దుంప జాతులు, తీగ జాతులు, ఆకుకూరలు సహా 22 రకాల కూరగాయలను సహజ సిద్ధంగా పెంచుతున్నామన్నారు. తెగుళ్ల నివారణకు ద్రవ జీవామృతం, ఘనజీవామృతం వాడుతున్నామని, రసాయన మందులు లేకుండా ప్రకృతి వ్యవసాయం చేస్తున్నామని తెలిపారు. గురుకుల విద్యార్థులకు అవసరమైన, పోషక విలువలతో కూడిన కూరగాయలు లభించడమే కాక వీటి ద్వారా ఆదాయాన్ని కూడా ఆర్జించవచ్చని తెలిపారు. ఏ. కొండూరులో రైస్ మిల్లును పరిశీలించి రైతు సేవ కేంద్రాలకు సకాలంలో గోనె సంచులు పంపాలని ఆదేశించారు. రామన్నపాలెంలో ప్రకృతి వ్యవసాయ పద్ధతులతో దాదాపు 30 రకాల పప్పుధాన్యాలు, తృణధాన్యాలు, సుగంధ ద్రవ్యాలు, దుంప, తీగ జాతులను పండిస్తున్న కే. ప్రశాంత్ అనే రైతు పొలాన్ని పరిశీలించారు. ప్రధాన పంట ఖర్చును అంతర పంటల ద్వారా పొందే విధానాన్ని, ఉత్పత్తులను మార్కెటింగ్ చేస్తున్న తీరును అడిగి తెలుసుకున్నారు. ధాన్యం సేకరణ షెడ్యూల్ ను వాట్సాప్ ద్వారా పొందవచ్చని తెలిపారు. 7337559375 నెంబర్ కు ఈ క్రాప్ లో నమోదైన రైతు ఆధార్ నెంబర్ పంపితే, శాంపిల్ టెస్టింగ్, సేకరణ తేదీ సమాచారాన్ని వాట్సాప్ ద్వారా తెలియజేస్తామన్నారు. వాట్సప్ లేని రైతులు వ్యవసాయ సహాయకుల ద్వారా ఈ సమాచారం పొందవచ్చని చెప్పారు. ధాన్యం కొనుగోలుకు సంబంధించిన సమాచారం కోసం 1967 టోల్ ఫ్రీ నెంబర్ ను లేదా జిల్లా కంట్రోల్ రూమ్ నెంబర్ 7702003571ను సంప్రదించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో తిరువూరు ఆర్డీఓ కే. మాధురి, ఏపీ సీఎన్ఎఫ్ జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ వై.శంకర్ నాయక్, తహసిల్దార్ కె. లక్ష్మి, డిఎంఎం నాగేశ్వరమ్మ పాల్గొన్నారు.

# రెబల్ స్టార్ ప్రభాస్ జన్మదిన వేడుకలలో గద్దె క్రాంతి

విజయవాడ, అక్టోబర్ 23(సందేశం టైమ్స్) :తూర్పు నియోజకవర్గం లోని 21వ డివిజన్  కృష్ణలంక నిర్మల శిశు భవనం లోని పిల్లలతో కలిసి పోదూరు పవన్ కుమార్ ఫ్రెండ్స్ సర్కిల్ ఆధ్వర్యంలో యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్ జన్మదిన వేడుకలు కేక్ కటింగ్ ఫ్రూట్స్ పంపిణీ పిల్లలకు గ్రుడ్లు బిస్కెట్లు పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించుకోవడం అయినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా  యువ నాయకులు గద్దె క్రాంతి కుమార్ విచ్చేసి పిల్లల యోగక్షేమాలు అడిగి తెలుసుకుని వారితో కలిసి కేక్ కట్ చేసి ఫ్రూట్స్ పంపిణీ గ్రుడ్లు బిస్కెట్లు పంపిణీ కార్యక్రమం ఘనంగా చేశారు...ఈ సందర్భంగా  గద్దె క్రాంతి కుమార్ మాట్లాడుతూ ప్రభాస్ పుట్టినరోజు వేడుకలు తెలుగు రాష్ట్రాలకే పరిమితం కాదు, దేశవ్యాప్తంగా ఓవర్సీస్‌లోనూ ఈ బర్త్‌డేను గ్రాండ్ గా సెలబ్రేట్ చేసుకుంటున్నారు అని, ఇది అయన సంపాదించుకున్న పాన్ ఇండియా, పాన్ వరల్డ్ క్రేజ్‌కు నిదర్శమని...?ఒకప్పుడుహాహాటాలీవుడ్ స్టార్‌గా ఉన్న ప్రభాస్, ‘బాహుబలి’తో తన రేంజ్‌ను పూర్తిగా తెలుగు సినిమా ఖ్యాతిని ఖండాంతరాలకు తీసుకెళ్లిన అతి కొద్ది మంది హీరోలలో ఆయన ఒకరు అని, ప్రభాస్ సినిమా వస్తుందంటే, అది ఏ భాషలో అయినా, ఏహాహాదేశంలో అయినా భారీ ఓపెనింగ్స్‌ను రాబడుతు యూఎస్, యూకే, జపాన్ ఇలా ప్రతీ చోటా ప్రభాస్ సినిమాలకు స్పెషల్ ఫాలోయింగ్ ఉంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో:-  పాల్గొన్నారు. పులకరం నరసింహారావు, చింతపల్లి వంశీ, అద్దంకి ఉమా, కంచర్ల అవినాష్ ,ముదిగుప్ప రవీంద్ర, నిమ్మకూరు కృష్ణ, యు కనకరావు, నున్న శివనాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు



# సంపాదకీయం

## హమాస్ దుర్మార్గం ఇజ్రాయెల్ అమానుషం

అక్టోబర్ 7, 2023న ఇజ్రాయెల్‌పై హమాస్ చేసిన దాడి, నాజీ పాలన తర్వాత జరిగిన అతి పెద్ద మానవ ఊచకోత. ఈ దాడి ప్రధానంగా జరిగింది మిలిటరీ మీద కాదు. ఐక్యరాజ్యసమితి నివేదిక ప్రకారం చనిపోయిన వారిలో సుమారు 850మంది పౌరులు ఉండగా 350మంది మిలిటరీ పోలీసులు ఉన్నారు. ఈ దాడిలో సేఫ్ హౌస్‌లో దాక్కోడానికి ప్రయత్నించిన సాధారణ పౌరులను%–% వారు పిల్లలా, వృద్ధులా అన్నదానితో సంబంధం లేకుండా%–% మంటల్లో తగలబెట్టారని ఐక్యరాజ్యసమితి నిర్ధారించింది. లూటీలు జరిగాయని, తలలు నరికివేయడం కూడా జరిగిందని ఆ నివేదిక తేల్చిచెప్పింది. అంతేగాక సెక్సువల్ వయెలెన్స్ మీద ఐరాస సెక్రెటరీ జనరల్ జరిపిన ప్రత్యేక పరిశోధనలో కిబ్బుట్జ్ ప్రాంతంలో రేప్‌లు, గ్యాంగ్ రేప్‌లు జరిగాయని తేలింది. ఎన్నోచోట్ల స్త్రీల అర్ధనగ్న, నగ్న దేహాలు పడివున్నాయని, మర్మాంగాల ఛేదనం జరిగిందని ఆ ఐరాస బృందం కనుగొన్నది. ఈ బృందం సుమారు 5000 ఫొటోలు, 50 గంటల నిడివి ఉన్న ట్రాఫిక్ కెమెరాలతో సహా అన్ని రకాల ఆడియో, వీడియో ఫైళ్లనూ పరిశీలించి, ప్రత్యక్ష సాక్షులను విచారించి ఈ నివేదికను రూపొందించింది. 'హమాస్' అనే పేరు 'హరఖత్ అల్ ముఖవా అల్ ఇస్లామియా' అన్న పూర్తిపేరుకు క్లుప్తపదం. దీనికి అర్థం 'ఇస్లామిక్ ప్రతిఘటన ఉద్యమం' అని. ఈ సంస్థ ఫండమెంటల్ స్వభావం కలిగినది. యాసర్ అరాఫత్ నాయకత్వంలో పాలస్తీనా విమోచన ఉద్యమంలో భాగంగా ఏర్పడిన పార్టీ 'ఫతా'. ఈ ఫతా పార్టీ పాలస్తీనాలోని వెస్ట్ బ్యాంక్‌ను పాలిస్తుంది. ఫతా పార్టీ ఆదర్శం ఒక సర్వసత్తాక, గణతంత్ర, లౌకిక పాలస్తీనాను ఏర్పరచడం. %అయితే హమాస్ భావజాలం అందుకు భిన్నమైనది. కేవలం ఇస్లాం మత సౌభ్రాతృత్వంతో కూడిన పాలస్తీనాను ఏర్పరచడమే దాని ఆదర్శం. ఆ సంస్థ 1988లో తన శాసనావళిలో స్పష్టంగా%–% ఇజ్రాయెల్‌ను తుడిచిపెట్టేసి జోర్డాన్ నది నుంచి మధ్యధరా సముద్రం దాకా పాలస్తీనా 'ఇస్లామిక్' సామ్రాజ్యాన్ని ఏర్పరచడం తన ఆదర్శమని రాసుకున్నది. హమాస్ ఇంతటి స్పష్టమైన ఉద్దేశంతో ఏర్పడటంతో సహజంగానే ఇజ్రాయెల్‌లో దీనిపట్ల అప్రమత్తత నెలకొన్నది. 2007 ఎన్నికల్లో ఫతా పార్టీని హమాస్ గాజాలో ఓడించింది (132 సీట్లకు గాను 74 సీట్లు గెలుచుకుంది). ఆ తర్వాత ఫతా సంస్థపై దాడులు, హత్యలు, చిత్రహింసలతో విరుచుకుపడింది. చివరకు ఆ ప్రాంతంలో తానే ఏకైక పార్టీగా మిగిలి, అధికారం చెలాయిస్తూ వచ్చింది. మిలిటరీ హత్యాకాండను నమ్ముతూ, తమను రూపుమాపే లక్ష్యంతో ఉన్న హమాస్ అధికారంలోకి రావటంతో సహజంగానే ఇజ్రాయెల్ 2007 తర్వాత గాజా చుట్టూ ఒక పూర్తి నిర్బంధ స్థితిని తీసుకువచ్చింది. అంతవరకు అమెరికా, యూరోప్‌ల నుంచి మిలియన్ డాలర్లలో అందే ఆర్థిక సహాయం కూడా నిలిచిపోయింది. హమాస్ ఒక విముక్తి పోరాట సంస్థ అని చెప్పే వాళ్ళకు విప్లవం ఎలా ఉంటుందో తెలియకపోయి ఉండాలి, లేదా అది 'ఫాల్స్ గ్లోరిఫికేషన్' ద్వారా సమర్థించడం అయినా అయి ఉండాలి. మన దేశ స్వాతంత్ర్యం కోసం భగత్‌సింగ్ పార్లమెంట్‌లో బాంబులు వేసాడు గాని, వెళ్ళి బ్రిటిష్ కుటుంబంలో చిన్నపిల్లల మీద, ఇంట్లో స్త్రీల మీద బాంబు వేయలేదు. మన దేశంలో మిలిటరీ విముక్తి పోరాటం చేస్తోందని చెప్పుకునే అతి పెద్ద సాయుధ పోరాట మావోయిస్ట్ సంస్థ కూడా ఇందులో కనీసం ఒకటవ వంతు హత్యాకాండకు కూడా పాల్పడలేదు. కేవలం మిలిటరీ పైన, పోలీసుల పైన, అధికార యంత్రాంగం పైన మాత్రమే దాడులు చేయడం అన్నది%–% ఏ విముక్తి పోరాటం అయినా పాటించే ఒక అలిఖిత యుద్ధ న్యాయం. నక్సలైట్లు భూస్వాముల ఇళ్ళల్లోకి ప్రవేశించి భూస్వాములను చంపిన సందర్భాలు ఉన్నాయి కానీ, వాళ్ళ ఇంట్లో భార్యలను చెరచడం, పిల్లల్ని తగలబెట్టడం జరగలేదు. హింసను అంగీకరించడం అంగీకరించకపోవడం అది వేరే చర్చ.ఏ దిశా లేని హింస అన్నది కేవలం టెర్రరిజం మాత్రమే! అయితే హమాస్ నాయకుడు ఘజీ హమద్ "మేము అక్టోబర్ 7న చేసిన హత్యాకాండ వల్లనే ఈ రోజు ప్రపంచం మా సమస్యను గుర్తిస్తున్నది" అని ప్రకటించాడు. అడ్డూ అదుపూ లేని ఏ హింసనైనా ఎవరైనా గుర్తిస్తారు. ఆ గుర్తించేది ఏ దృక్పథంతో గుర్తిస్తున్నారు అన్నది ముఖ్యం. ఈ కనీస ఆలోచన లేని యుద్ధ వీరులు చేసే దుర్మార్గాన్ని లిబరల్స్ ఏ మాత్రం విచక్షణ లేకుండా తలకెత్తుకోవడం ఈ ప్రపంచ మానవ సమాజం చేసుకున్న దురదృష్టం. పాలస్తీనా సమస్య వేరు, హమాస్ ప్రతిఘటన వేరు. ఈ రెంటి మధ్య అయోమయానికి గురై, రెండిటినీ ఒకే రకంగా తలకెత్తుకోవడం అవివేకం. హమాస్ దాడి తర్వాత ఇజ్రాయెల్ ప్రతిస్పందన మరింత అమానుషం! అందులో '%జూతీశీజూశీతీఱశీఅఝవ తీవంజూశీఅంవ%' అన్నది లేదు. హమాస్ సభ్యులు ఇళ్ళ కింద, హాస్పిటల్స్ కింద టన్నెల్స్‌లోనూ దాక్కున్నారని చెప్పి ఇజ్రాయెల్ ఎడాపెడా హాస్పిటళ్లను, స్కూళ్లను పేల్చివేస్తుంటే మానవ సమాజం యావత్తూ సాక్షులుగా మిగిలిపోవాల్సి రావటం దారుణమైన స్థితి! ప్రపంచంలోనే అతిపెద్ద, అతిశక్తిమంతమైన సీక్రెట్ ఏజెన్సీగా పేరుమోసిన ఇజ్రాయెల్‌కి చెందిన 'మొసాద్' కూడా అక్టోబర్ దాడిని పసిగట్టలేకపోయిందంటే ఎంత సిగ్గుమాలిన విషయం! దాడి జరిగిన తర్వాత బందీలు ఎక్కడున్నారో, హమాస్ మిలిటెంట్లు ఎక్కడున్నారో కూడా ఆ ఏజెన్సీ పసిగట్టలేకపోయింది. ఫలితంగా ఎక్కడపడితే అక్కడ ఎయిర్ స్ట్రైక్స్ చేసి 67,000 మందిని ఇజ్రాయెల్ పొట్టనబెట్టుకుంది. ఇందులో 70 శాతం స్త్రీలు, పిల్లలు ఉన్నారు! అందులో హమాస్ మిలిటెంట్స్ 20 శాతం కూడా లేరు అని అంతర్జాతీయ మీడియా నివేదికలు చెప్తున్నాయి.

ఇజ్రాయెల్ ఇది 'కొలేటరల్ డ్యామేజ్' అని నచ్చచెప్తోంది. తమాషా ఏమంటే%–% 'ఇదంతా ఒట్టి కొలేటరల్ డ్యామేజ్ మాత్రమే! మెయిన్ డ్యామేజ్ అతి స్వల్పం! అంటే ఒక్క మిలిటెంట్‌ను చంపాలంటే నలుగురు సాధారణ పౌరులను చంపవచ్చు' అని ఇజ్రాయెల్ ఇక్కడ తీర్మానిస్తున్నది. ఇన్ని యుద్ధాలు జరిగిన ఈ భూ ఖండంలో ఇంత అమానుషంగా, ఇంత స్థాయిలో, ఇంత %ఎఱంజూతీశీజూశీతీఱశీఅ–ఫ్వ%గా సాధారణ ప్రజలు ప్రాణాలు కోల్పోయింది లేదు (నాగసాకి, హిరోషిమా బాంబ్ ఘటన మినహాయిస్తే). నేడు సామ్రాజ్య వాదానికి, ఇస్లామిక్ విస్తరణ వాదానికి మధ్యలో నలిగిపోతున్నది ప్రపంచం. ఒకరు ఆస్తుల గురించి రాజకీయాలు చేస్తే, మరొకరు తమ మత విశ్వాసం వ్యాప్తి కోసం, మూఢులైన ప్రజల్లో తమ అధికార ప్రాబల్యం కోసం మానవ సమాజ వినాశనానికి పాల్పడుతున్నారు. ఒక తోడేలుకీ, ఒక పులికీ మధ్య చిక్కుకున్న గొర్రెపిల్ల పాలస్తీనా! ఫతా పార్టీ పూర్తిగా విఫలం కావడంతో దిక్కు తోచని పాలస్తీనా ప్రజలు హమాస్ వెనుక గుడ్డిగా తరలివెళ్ళారు.

# బలహీనపడనున్న అల్పపీడనం.. భారీ వర్షాలు

అమరావతి, అక్టోబరు23(సందేశం టైమ్స్): పశ్చిమ వాయువ్య దిశగా కదులుతూ ఉత్తర తమిళనాడు, పరిసర ప్రాంతాల్లో ఏర్పడిన తీవ్ర అల్పపీడనం గురువారం అంటే.. ఈ రోజు బలహీనపడే అవకాశం ఉందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ వెల్లడించారు. దీని ప్రభావంతో నెల్లూరు, ప్రకాశం జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురుస్తాయని తెలిపారు. ఇక కర్నూలు, తిరుపతి జిల్లాల్లో పిడుగులతో కూడిన మోస్తరు నుంచి భారీ వర్షాలు పడతాయని చెప్పారు. అలాగే మిగిలిన జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో పిడుగులతో పాటు వర్షాలు




కురుస్తాయని పేర్కొన్నారు. చెట్లు కింద నిలబడ వద్దని ప్రజలకు సూచించారు. భారీ వర్షాలు నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని ప్రజలను కోరారు.మరోవైపు.. ఈ అల్పపీడన ప్రభావంతో రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ కారణంగా రహదారులన్నీ జలమయమయ్యాయి. వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. మంగళవారం ఉదయం నుంచి బుధవారం ఉదయం వరకు అత్యధికంగా తిరుపతి జిల్లాలోని శ్రీకాళహస్తిలో 19 సెంటీ మీటర్ల వర్షపాతం నమోదయింది. ఇక దక్షిణ కోస్తా, రాయలసీమల్లోని పలు ప్రాంతాల్లో 10 సెంటీమీటర్లకు పైగా వర్షం కురిసింది.పొరుగున్న తమిళనాడులో గత రెండు రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఆ రాష్ట్రంలోని 12 జిల్లాల్లో బుధవారం పాఠశాలకు సెలవు ప్రకటించారు. ఈ భారీ వర్షం ధాటికి లక్షలాది ఎకరాల్లోని వరి పంట నీట మునిగింది. ఈ వర్షం కారణంగా పలువురు మరణించారు. భారీ వర్షాల నేపథ్యంలో అధికార యంత్రాంగాన్ని ప్రభుత్వం అప్రమత్తం చేసింది.

# రాష్ట్రానికి 2 ఎలివేటెడ్ రైల్ కారిడార్లు

అమరావతి, అక్టోబరు23(సందేశం టైమ్స్)::ఆంధ్రప్రదేశ్ మీదుగా మరో భారీ రైల్వే ప్రాజెక్టు నిర్మాణానికి దక్షిణ మధ్య రైల్వే (ఎస్సీఆర్) ప్రతిపాదనలు సిద్ధం చేసింది. మెజార్టీ భాగం రాష్ట్రం గుండా వెళ్లే విధంగా రెండు హైస్పీడ్ ఎలివేటెడ్ రైల్ కారిడార్లకు రూట్ మ్యాప్ సిద్ధం చేసింది. ఎస్సీఆర్ ప్రతిపాదనల మేరకు గంటకు 350 కిలోమీటర్ల వేగంతో ప్రయాణించేలా రైల్వే లైన్లను ఏర్పాటు చేయనున్నారు. హైదరాబాద్–బెంగళూరు కారిడార్‌ను 605 కిలోమీటర్లు, హైదరాబాద్–చెన్నై కారిడార్‌ను 760 కిలోమీటర్ల దూరం నిర్మించనున్నారు. రెండు కలిపి 1,365 కిలోమీటర్ల పొడవు గల హై స్పీడ్ కారిడార్లు అందుబాటులోకి రానున్నాయి. ఈ రెండు కారిడార్లు 767 కిలోమీటర్ల మేర ఆంధ్రప్రదేశ్ భూభాగంలో ఏర్పాటు కానున్నాయి. ఈ రెండు ప్రాజెక్టులకు ఎస్సీఆర్ రూ.5.42 లక్షల కోట్ల వ్యయంతో అంచనాలు సిద్ధం చేసింది. హైదరాబాద్–బెంగళూరు కారిడార్‌కు రూ.2.38 లక్షల కోట్లు, హైదరాబాద్–చెన్నై కారిడార్‌కు రూ.3.04 లక్షల కోట్లు ఖర్చు అవుతుందని అంచనా. హైదరాబాద్–బెంగళూరు కారిడార్‌కు సంబంధించి ఏపీలో 263 కిలోమీటర్ల రైల్వే లైన్ నిర్మాణం చేపడతారు. 6 ప్రత్యేక స్టేషన్లు ఏర్పాటు చేయనున్నారు. అలాగే హైదరాబాద్–చెన్నై కారిడార్‌కు సంబంధించి ఏపీలో 9 ప్రత్యేక స్టేషన్లు ఏర్పాటు చేయడంతో పాటు 504 కి.మీ. రైల్వే లైన్ నిర్మాణం చేపట్టనున్నారు. ఈ రెండు కారిడార్లలో ముఖ్యమైన వర్కులు ఏపీలోనే జరగనున్నాయి.

# బిల్లుల కోసం రోడ్డెక్కిన కాంట్రాక్టర్లు

విజయవాడ సిటీ/విజయవాడ,అక్టోబరు23(సందేశం టైమ్స్): బిల్లుల కోసం కాంట్రాక్టర్లు ఆందోళన బాట పట్టారు. విజయవాడలోని అర్‌అండ్‌బీ, ఆర్‌డబ్ల్యూఎస్ కార్యాలయాల వద్ద నిరసన వ్యక్తం చేశారు. కొవిడ్ సమయంలో రాష్ట్రవ్యాప్తంగా పలు గ్రామాల్లో 170 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు(పీహెచ్‌సీ) నిర్మించిన కాంట్రాక్టర్లు ఆర్‌అండ్‌బీ చీఫ్ ఇంజనీర్ ఎన్.మాధవి సుకన్య చాంబర్ ముందు కొద్దిసేపు ప్లకార్డులు ప్రదర్శించారు. సీఈ చాంబర్‌లోకి ప్రవేశించి ఆమెకు వినతిపత్రాలు అందజేశారు. అనంతరం అక్కడే నేలపై కూర్చుని బిల్లులు చెల్లించాలని, లేదంటే ఆత్మహత్యలు చేసుకుంటామని ప్లకార్డులు ప్రదర్శించారు. స్టేట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ బిల్డింగ్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ (ఎస్‌ఏబీసీఏ) పిలుపు మేరకు 26 జిల్లాల నుంచి 74 మంది కాంట్రాక్టర్లు ఈ ఆందోళనలో పాల్గొన్నారు. పోలీసుల రంగప్రవేశంతో అక్కడ కొంతసేపు ఉద్రిక్తత నెలకొంది. రవాణా, రోడ్లు, భవనాల ముఖ్య కార్యదర్శి కృష్ణబాబు దగ్గరకు తమను తీసుకెళ్లాలని వారు సీఈని కోరడంతో ఐదుగురు కాంట్రాక్టర్లను ఆమె సచివాలయానికి తీసుకెళ్లారు. నెల రోజుల్లో బిల్లుల చెల్లింపునకు కృష్ణబాబు హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.

కాంట్రాక్టర్ల పొట్ట కొడతారా?

జల్ జీవన్ మిషన్(జేజేఎం) పనుల బిల్లుల చెల్లింపుల్లో కార్పొరేట్ కంపెనీలపై వల్లమాలిన ప్రేమతో చిన్న కాంట్రాక్టర్ల పొట్ట కొడతారా అంటూ గ్రామీణ నీటి సరఫరా (ఆర్‌డబ్ల్యూఎస్) కాంట్రాక్టర్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. నవ్యాంధ్ర ఆర్‌డబ్ల్యూఎస్ కాంట్రాక్టర్ల అసోసియేషన్ నేతృత్వంలో 26 జిల్లాల నుంచి పెద్దసంఖ్యలో తరలివచ్చిన కాంట్రాక్టర్లు గొల్లపూడి ఎన్‌టీఆర్ సెంటర్‌కు చేరుకున్నారు. తమ సమస్యలపై ఎన్టీఆర్ విగ్రహానికి మెమోరాండం ఇచ్చి, కొద్దిసేపు ధర్నా నిర్వహించారు.




ఆ తర్వాత ర్యాలీగా ఈఎన్‌సీ కార్యాలయానికి చేరుకొని, మౌన నిరాహారదీక్ష చేపట్టారు. బిల్లులు చెల్లిస్తామని హామీ ఇచ్చే వరకు దీక్షను కొనసాగించాలని నిర్ణయించారు. గత రెండు పర్యాయాలు ప్రభుత్వం విడుదల చేసిన నిధులను బడా కాంట్రాక్టర్లకే చెల్లించారు. రెండో దఫా 15శాతం మాత్రమే చిన్న కాంట్రాక్టర్లకు చెల్లించారు. గత నెలలో ప్రభుత్వం రూ.150 కోట్ల చెల్లింపులకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. వాటిని కూడా రెండు పెద్ద సంస్థలకు చెల్లించేందుకు లోపాయికారీగా అధికారులు ప్రయత్నిస్తున్నారన్న సమాచారంతో చిన్న కాంట్రాక్టర్లలో ఆందోళన నెలకొంది. దీంతో ప్రత్యక్ష ఆందోళనకు సిద్ధమయ్యారు. జేజేఎం బిల్లుల చెల్లింపు విషయంలో పనులు చేపట్టిన తేదీల ప్రకారం కాకుండా ఉన్నతాధికారులు ఇష్టానుసారం చెల్లిస్తున్నారని నవ్యాంధ్ర ఆర్‌డబ్ల్యూఎస్ కాంట్రాక్టర్ల అసోసియేషన్ అగ్ర నాయకుడు వీబీ శ్రీనివాస్ ఆరోపించారు.

# తుని అత్యాచార నిందితుడు నారాయణరావు ఆత్మహత్య



కాకినాడ అక్టోబరు23(సందేశం టైమ్స్)::తుని అత్యాచార నిందితుడు తాటిక నారాయణరావు ఆత్మహత్య చేసుకున్నారు. చెరువులో దూకి ఆత్మహత్య చేసుకున్న అతడి మృతదేహాన్ని గురువారం ఉదయం వెలికి తీశారు. పోస్ట్‌మార్టం నిమిత్తం మృతదేహాన్ని కాకినాడ ప్రభుత్వాసుపత్రికి పోలీసులు తరలించారు. అర్ధరాత్రి నారాయణరావును తుని పోలీస్ స్టేషన్ నుంచి కోర్టుకు పోలీసులు తరలించారు. ఆ క్రమంలో బాత్‌రూమ్‌కు వెళ్తానని నారాయణరావు చెప్పడంతో.. తుని శివారులోని చెరువు పక్కన పోలీసులు తమ వాహనాన్ని ఆపారు. పోలీసుల వాహనం దిగిన వెంటనే.. అతడు చెరువులోకి దూకాడు. నిందితుడి ఆచూకీ కోసం గజ ఈతగాళ్ల సాయంతో గాలింపు చర్యలు చేపట్టారు. అర్ధరాత్రి కావడంతో అతడి మృతదేహం లభ్యం కాలేదు. గురువారం ఉదయం అతడి మృతదేహాన్ని చెరువులోని నుంచి వెలికి తీశారు.కాకినాడ జిల్లాలోని తునిలో మనవరాలి వయసున్న బాలికను గురుకుల పాఠశాల నుంచి నారాయణరావు నిర్మానుష్య ప్రాంతానికి తీసుకు వెళ్లి.. అత్యాచారానికి ఒడిగట్టాడు. బాలికకు తాను తాతనంటూ గురుకుల సిబ్బందిని చెప్పి.. బయటకు తీసుకు వెళ్లాడు. ఆ క్రమంలో తొండంగి సమీపంలో ఒక తోటలో అఘాయిత్యానికి ఒడిగట్టాడు. ఆ సమీపంలోనే ఉన్న ఒక వ్యక్తి గమనించి.. నారాయణ రావు వ్యవహారాన్ని వీడియో తీశాడు. అలాగే నారాయణరావును నిలదీశాడు. అనంతరం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఇక ఈవిషయం తెలిసిన బాలిక కుటుంబ సభ్యులతోపాటు స్థానికులు నారాయణరావుకు దేహశుద్ధి చేశారు. అనంతరం పోలీసులకు అప్పగించారు. అతడిపై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారు.

# స్కానింగ్ సెంటర్లపై నిరంతరం నిఘా ఉంచాలి: ఆర్డీఓ



అనంతపురం వైద్యం, అక్టోబరు23(సందేశం టైమ్స్):గర్భస్థ లింగ నిర్ధారణ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేస్తూ స్కానింగ్ సెంటర్లపై నిరంతర నిఘా పెట్టాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారులకు ఆర్డీఓ కేశవనాయుడు ఆదేశించారు. నగరంలోని తన కార్యాలయంలో ఆయన పీసీ అండ్ పీఎన్డీటీ యాక్టు అమలుపై సమీక్షను నిర్వహించారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ.. స్కానింగ్ సెంటర్లలో డాక్టర్ రిక్విజేషన లేకున్నా, నిబంధనలు పాటించకున్నా తక్షణమే చర్యలు తీసుకోవాలని సూచించారు. ఐసీడీఎస్, వైద్యశాఖ సంయుక్తంగా పని చేస్తూ బాల్య వివాహాలపై ఇంటింటికీ అవగాహన కల్పించాలని ఆదేశించారు. కార్యక్రమంలో సర్వజన వైద్యశాల పీడియాట్రిక్స్ హెచఓడీ డాక్టర్ రవికుమార్, గైనకాలజిస్ట్ డాక్టర్ రేణుక, పేథాలజిస్ట్ డాక్టర్ శ్రీధర్, సీఐ శాంతిలాల్ పాల్గొన్నారు.

# వారెవ్వా... విశాఖ

# 'గూగుల్'కు ముందే 'రక్షణ'లో అంతర్జాతీయ ఖ్యాతి

## తూర్పు నౌకాదళ ప్రధాన కేంద్రం ఇదే...
## ప్రత్యామ్నాయ కేంద్రంగా 'వర్ష' నిర్మాణం
## అది... అణు జలాంతర్గాముల స్థావరం
## కొవ్వాడలో న్యూక్లియర్ పవర్ ప్లాంటు
## డీఆర్డీఓ అధీనంలో ఎన్ఎస్టీఎల్
## ఐఎన్ఎస్ కళింగలో మిస్సైల్ డిపో







అక్టోబరు 23(సందేశం టైమ్స్)::విశాఖపట్నం' పేరు ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా మార్మోగుతోంది. గూగుల్ సంస్థ రూ. 1.36 లక్షల కోట్లతో హైపర్ స్కేల్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ డేటా సెంటర్ ఏర్పాటు చేస్తామని ప్రకటించడంతో విశాఖపట్నం ఎక్కడుందో ప్రపంచ వ్యాప్తంగా వెదుకుతున్నారు. అయితే... అంతకంటే ముందే అగ్ర దేశాలు విశాఖను 'ప్రపంచ వ్యూహాత్మక రక్షణ కేంద్రం'గా గుర్తించాయి. అమెరికా, చైనా శాటిలైట్లు విశాఖను నిఘా కళ్లతో నిత్యం పరిశీలిస్తుంటాయి. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు, దశలవారీగా ఏర్పాటు చేస్తున్న సంస్థలే దీనికి కారణం.

%న్యూక్లియర్ సబ్‌మెరైన్ల తయారీ కేంద్రం

విశాఖపట్నంలో రెండు నౌకా నిర్మాణ కేంద్రాలు ఉన్నాయి. అందులో ఒకటి హిందూస్థాన్ షిప్‌యార్డ్ లిమిటెడ్. ఇక్కడ భారీ నౌకలతో పాటు సబ్‌మెరైన్ల నిర్మాణం, రీఫిట్ పనులు చేస్తారు. నష్టాల్లో ఉన్న ఈ సంస్థను ప్రభుత్వం రక్షణ శాఖ పరిధిలోకి తీసుకువచ్చింది. నేవీకి అవసరమైన 'సపోర్టింగ్ వెజల్స్' ఇక్కడ నిర్మిస్తున్నారు. ఇది కాకుండా నేవీకి ప్రత్యేకంగా 'షిప్ బిల్డింగ్ సెంటర్' (ఎస్‌బీసీ) ఉంది. ఇక్కడ గతంలో యుద్ధ నౌకలు తయారు చేసేవారు. ఇప్పుడు ఇది పూర్తిగా న్యూక్లియర్ సబ్‌మెరైన్ల తయారీలో నిమగ్నమైంది. రష్యా సహకారంతో మొదట ఐఎన్ఎస్ అరిహంత్ సబ్‌మెరైన్ తయారుచేశారు. ఆ తర్వాత ఐఎన్ఎస్ అరిఘాత్, ఆపై ఐఎన్ఎస్ అర్ధిమాన్‌లను నిర్మించారు. ఎస్‌బీసీలో నాలుగో న్యూక్లియర్ సబ్‌మెరైన్ నిర్మాణంలో ఉంది. ఇది కాకుండా ప్రాజెక్టు-77 పేరుతో మరో ఆరు అధునాతన న్యూక్లియర్ సబ్‌మెరైన్ల నిర్మాణానికి గత ఏడాది అక్టోబరులో కేంద్ర రక్షణ వ్యవహారాల క్యాబినెట్ కమిటీ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. దీనికి అవసరమైన మౌలిక వసతుల కోసం రూ.40 వేల కోట్ల బడ్జెట్ ప్రకటించింది. ఈ ప్రాజెక్టులో తయారయ్యే మొదటి సబ్‌మెరైన్‌ను జర్మనీకి విక్రయించాలని నిర్ణయించారు. దీనిని రెండేళ్లలో అందించాలనే లక్ష్యంతో పనిచేస్తున్నారు. ఇది సుమారు రూ.50వేల కోట్ల ఒప్పందమని తెలుస్తోంది.

కొవ్వాడలో న్యూక్లియర్ ప్లాంటుఆ

విశాఖపట్నానికి 70 కిలోమీటర్ల దూరంలోని కొవ్వాడలో న్యూక్లియర్ పవర్ ప్లాంటును 2,079 ఎకరాల్లో నిర్మిస్తున్నారు. ఇక్కడ వెయ్యి మెగావాట్ల సామర్థ్యం కలిగిన ఆరు అణు రియాక్టర్లను నిర్మించనున్నారు. అక్కడ పనిచేసే అధికారుల కోసం టౌన్‌షిప్ నిర్మాణం కూడా పూర్తి చేశారు.

నేవీ చేతికి 'ఐఎన్ఎస్ డేగా'

విశాఖపట్నంలో నేవీ వైమానిక స్థావరం ఐఎన్ఎస్ డేగా. విశాఖలో పౌర విమానాశ్రయం నేవీ ఆధ్వర్యంలోనే నడుస్తోంది. ఒకవైపు పౌర విమానాలు, మరో వైపు నేవీ విమానాలు వచ్చి వెళుతుంటాయి. దీనివల్ల ఇక్కడ ఆంక్షలు ఎక్కువ. భోగాపురంలో అధునాతన అంతర్జాతీయ విమానాశ్రయం నిర్మాణం శరవేగంతో జరుగుతోంది. దీనిని వచ్చే ఏడాది సెప్టెంబరులో ప్రారంభించాలని నిర్ణయించారు. అది ప్రారంభం కాగానే విశాఖ విమానాశ్రయాన్ని పూర్తిగా ఐఎన్ఎస్ డేగా అవసరాలకు ఉపయోగించుకుంటారు. మరిన్ని యుద్ధ విమానాలు ఇక్కడికి వస్తాయి. శిక్షణ కార్యక్రమాలూ పెరుగుతాయి.

# రైతులకు 300 కోట్ల టోకరా

పుట్టపర్తి రూరల్, అక్టోబరు23(సందేశం టైమ్స్):ధాన్యం కొనుగోళ్లలో రైతులను మోసగించడంతోపాటు ఎస్సీ, ఎస్టీలపై దాడులకు పాల్పడిన కేసుల్లో నిందితుడు, అంతర్రాష్ట మోసగాడు మోరంశెట్టి సురేశ్ అలియాస్ దాల్‌మిల్ సూరిని తెలంగాణలోని వరంగల్ జిల్లా కేంద్రంలో ఏపీ పోలీసులు అరెస్టు చేశారు. దాల్ మిల్ సూరిపై ఏపీ, తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్రల్లో 57 కేసులు ఉన్నాయని శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ సతీశ్‌కుమార్ తెలిపారు. ఆ వివరాలను పుట్టపర్తిలోని జిల్లా పోలీసు కార్యాలయంలో మీడియాకు ఆయన వివరించారు. పోలీసుల కథనం ప్రకారం, శ్రీ సత్యసాయి జిల్లా కొత్తచెరువు పట్టణానికి చెందిన దాల్‌మిల్ సూరి రైతులకు అధిక లాభాలను ఆశ చూపి, అప్పుమీద వారు పండించిన ధాన్యం తీసుకునేవాడు. ఆ తరువాత డబ్బులు ఎగ్గొట్టేవాడు. ఇలా రైతులు, వ్యాపారులను మోసగించి రూ.300 కోట్లకు పైగా దోచేశాడు. ఎస్సీ, ఎస్టీలపై దౌర్జన్యం చేసేవాడు. ఆరునెలల క్రితం భూమి విషయంలో కొత్తచెరువులో గొడవ జరిగింది. ఈ ఘటనలో దాల్‌మిల్ సూరిపై హత్యాయత్నం కేసు నమోదైంది. ఒక్క సత్యసాయి జిల్లాలోనే ఇతనిపై 26 కేసులు ఉన్నాయి. మొత్తంగా 57 కేసులు నమోదయ్యాయి. ఈ




వ్యవహారంలో దాల్‌మిల్ సూరితోపాటు తమ్ము డు పాండు, కుటుంబ సభ్యులను కూడా విచారిస్తున్నారు. దాల్‌మిల్ సూరిపై పీడీ చట్టం కింద కఠిన చర్యలు తీసుకుంటున్నట్టు ఎస్పీ తెలిపారు. నిందితుడు హైకోర్టులో వేసిన పిటిషన్ డిస్మిస్ కావడంతో కేసు మరింత బలపడిందన్నారు. నిందితుడు, అతడి కుటుంబ సభ్యుల ఆస్తులను జప్తు చేయనున్నట్టు తెలిపారు.

# పశువైద్య సేవల్లో అలసత్వంపై ఏడీ నిలదీత

నరసన్నపేట,అక్టోబరు23(సందేశం టైమ్స్): పశువైద్య సేవలు అందించడంలో వైద్యుల నిర్లక్ష్య వైఖరి వీడనాడాలని పాడిరైతులు ఆందోళన చేపట్టారు.స్థానిక దేశవానిపేట పశువైద్యశాల కు వైద్యులు సకాలంలో రాకపోవడంపై ఏడీ ప్రసాదవర్మను నిలదీశారు. గత నాలుగు నెలలుగా పశువైద్యసేవలను అందడంలేదని.. వైద్యులు ఏ సమయంలో వస్తున్నారో తెలియ క ఇబ్బంది పడుతున్నామని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. సకాలంలో వైద్యం అందక పశువులు మృతిచెందినట్టు రైతులు నడిమింటి నర్సింహాలు, బగ్గు రవి అన్నారు.



ఏడీ ప్రసాదవర్మ స్పందించి ప్రతీ రోజు వైద్యసేవలను అందించడం జరుగుతుందని వైద్యులను డిప్యూటేషన్ పద్ధతిలో వేయడం జరుగుతుందని తెలిపారు. ఆందోళనలో దేశవానిపేటకు చెందిన పంగ చిన్నికృష్ణ, మెయ్యశ్రీను తదితరులు పాల్గొన్నారు.

# రూప్‌చంద్ ధర ఢమాల్ !



నిడమర్రు అక్టోబరు23(సందేశం టైమ్స్): కోస్తా తీర ప్రాంతంలో చేపల సాగులో ప్రధానంగా రూప్‌చంద్ ధర అత్యంత కనిష్టసాా?యికి చేరుకుంది. గత దశాబ్ద కాలంలో ఎన్నడూ ఈ ధర పలకలేదని ఈ ధర వల్ల రూప్‌చంద్ సాగు చేసే రైతులు తీవ్రనష్టాలలో కూరుకుపోతున్నారు. సాగు కష్టమవుతోందని, కనీసం మేతలు, లీజులు కూడా రావడం లేదని రైతులు వాపోతున్నారు. చేపల మేతలు అందించే ఫీడ్ కంపెనీలు సొమ్ము కడితేనే అందిస్తామని చెబుతున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై ఆంధ్రజ్యోతి ప్రత్యేక కథనం. ఈ సంవత్సరం జూన్ చివర నుంచి రూప్‌చంద్ ధర పతనం కావడం ప్రారంభమైంది. రైతు వద్ద రూ.114%-% 115 పలికిన చేప ధర పతనమవుతూ ప్రస్తుతం గత ఐదేళ్లలో కనిష్ట స్థాయి రూ.80కు దిగజారింది. ఇప్పుడున్న మార్కెట్ విశ్లేషకుల అంచనా ప్రకారం ఈ ధర ఇంకా పతనమయ్యే అవకాశం ఉందని చెబుతున్నారు. ఇదే జరిగితే గోదావరి, కృష్ణా ఆయకట్టు ప్రాంతంలో ఇకమీదట చేపల చెరువుల జోలికి వెళ్లేలేని పరిస్థితి దాపరిస్తుందని వాపోతున్నారు.

# టెక్కలికి బస్సు సౌకర్యం కల్పించాలి




కొత్తూరు, అక్టోబరు23(సందేశం టైమ్స్): మండలం కేంద్రం నుంచి డివిజనల్ కేం ద్రం టెక్కలికి బస్సు సౌకర్యం కల్పించాలని కోరుతూ కొత్తూరులో సీపీఎం నాయకులు సిర్ల ప్రసాద్ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. సుదూరు ప్రాంతంలో ఉన్న టెక్కలికి వివిధ పనులపై ప్రజలు వెళ్లాలంటే నాలుగు బస్సులు మారాల్సి వస్తుందని, దీంతో ప్రజలు అవస్థ పడుతున్నారంటూ నినాదాలు చేశా రు. వీటితో పాటు మండలంలో మారుమూల ప్రాంతాలైన గొట్టిపల్లి, ఆకుల తంపర, అంగూరు, దిమిలి, పోనుటూరు, కడుమ గ్రామాలకు బస్సులు పున ద్ధరించాలని కోరారు. సీపీఎం నాయకులు నిమ్మక అప్పన్న, దుర్గారావు, జమ్మయ్య, రమేష్, గణపతి రాములు సూర్యనారాయణ పాల్గొన్నారు.


# ఆలమూరు చెరువుకు ఎమ్మెల్యే గంగపూజ

అనంతపురంరూరల్,అక్టోబరు23(సందేశం టైమ్స్):మండలంలోని ఆలమూరు చెరువు రెండురోజుల కిందట మరువ పారింది. దీంతో ఆ చెరువును ఎమ్మెల్యే పరిటాల సునీత సాయంత్రం పరిశీలించారు.గంగపూజ నిర్వహించి, జలహారతి ఇచ్చారు. గంగమ్మ తల్లికి సారె సమర్పించారు. అనంతరం మాట్లాడుతూ.. రాప్తాడు నియోజకవర్గంలో ప్రతి చెరువును హంద్రీ నీవా నీటితో నింపాలన్నదే తమ లక్ష్యమని తెలిపారు. నియోజకవర్గానికి హంద్రీనీవా నీరు రాదని వైసీపీ నాయకులు దుష్ప్రచారం చేశారన్నారు. ఇప్పుడు గతం కంటే ఎక్కువగా చెరువులకు నీరు అందుతోందని అన్నారు. ఇప్పటికైనా వైసీపీ నాయకులు దుష్ప్రచారం మానాలన్నారు. తొలుత గ్రామస్థులు ఎమ్మెల్యేకు ఘనస్వాగతం పలికారు. కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు ఆలమూరు సూరి, నాగేంద్రరెడ్డి, సంజీవులు తదితరులు పాల్గొన్నారు.



# తాండవ నదిలో బాలుడు గల్లంతు

తుని రూరల్, అక్టోబరు23(సందేశం టైమ్స్):కాకినాడ జిల్లా తునిలో తాండవ నదిలో 11 ఏళ్ల బాలుడు గల్లంతయ్యాడు. వివ రాల ప్రకారం.. తుని పట్టణంలోని రాజీవ్ గృహకల్పకాలనీకి చెందిన మాకిరెడ్డి స్వరాజ్ (11), బావిశెట్టి గణేష్ (14) ఉ దయం తుని శివారు కాత్రావుల వద్ద తాం డవ నదిలో స్నానానికి దిగారు. ఇద్దరు బాలు రు గల్లంతవుతుండగా ఇది గమనించి స్థానికు లు ఒకరిని కాపాడారు. మాకిరెడ్డి స్వరాజ్ (11) అనే బాలుడు గల్లంతయ్యాడు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలిం చారు. గత ఈతగాళ్ల



సాయంతో గాలింపు చర్యలు చేపట్టారు. కానీ స్వరాజ్ ఆచూకీ ల భించకపోవడంతో అతడి కుటుంబ సభ్యు లు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.

# ఏనుగుల హల్ చల్



చంద్రగిరిఅక్టోబరు23(సందేశం టైమ్స్): చంద్రగిరి మండలంలో రంగంపేట, కందుల వారిపల్లె, చిన్నరామాపురం, భీమవరం తదితర ప్రాంతాలలో గత మూడు రోజులుగా తొమ్మిది ఏనుగుల గుంపు పంట పొలాలను భీభత్సంగా ధ్వంసం చేస్తున్నాయి. తెల్లవారుజామున ఏనుగులు గుంపు చిన్న రామాపురం, భీమవరం సమీపంలోని వరి, కొబ్బరి, అరటి పంటలను ధ్వంసం చేసి ఎగువ కూచువారిపల్లి సమీపంలో రిజర్వ్ ఫారెస్ట్ కంపార్ట్మెంట్ నెంబర్ 48 నాగపట్ల వెస్ట్ బీట్ లోనికి ప్రవేశించాయని ఫారెస్ట్ అధికారులు తెలిపారు. చుట్టు ప్రక్కల గ్రామస్తులంతా భయాందోళనకు గురై అటవీశాఖ అధికారులకు సమాచారం అందించారు . సమాచారం అందుకున్న అటవీ శాఖ అధికారులు ఘటనా స్థలానికి చేరుకుని ధ్వంసం చేసిన ప్రదేశాన్ని పరిశీలించి. ప్రజలు రాత్రిపూట అప్రమత్తంగా ఉండాలని అటవీ శాఖ అధికారులు హెచ్చరికలు కూడా జారీ చేశారు. ఈ రోజు రాత్రికి రంగంపేట, నాగపట్ల పరిసర ప్రాంతాలలో కూడా సంచరించే అవకాశం ఉందని అటవీశాఖ అధికారులు చెబుతున్నారు.

# దైవ దర్శనానికి వెళ్లొస్తుండగా విషాదం



ముమ్మిడివరం అక్టోబరు23(సందేశం టైమ్స్): అప్పనపల్లి దైవ దర్శనానికి వెళ్లి తిరిగి ఇంటికి వెళ్తున్న వారిని కోళ్ల వ్యాను ఢీకొనడంతో మోటారు సైకిల్ నడుపుతున్న యువకుడు అక్కడికక్కడే మృతిచెందగా అతడి తల్లిదండ్రులు తీవ్రంగా గాయపడ్డారు. ఈ సంఘటన 216 జాతీయ రహదారి డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం నగర పంచాయతీ బైపాస్ రోడ్డులో గుత్తులవారిపాలెం సమీపంలో జరిగింది. యానాం సుభద్ర నగర్‌కు చెందిన దింపు కార్మికులు మట్టపర్తి నూకరాజు (50), అతడి భార్య నూకరత్నం (47), కుమారుడు రామవెంకటకృష్ణప్రసాద్ (22) పల్సర్ మోటారు సైకిల్‌పై అప్పనపల్లి బాలబాలాజీని దర్శించుకుని తిరిగి ఇంటికి వెళ్తుండగా ముమ్మిడివరం బైపాస్ రోడ్డు గుత్తులవారిపాలెం సమీపంలో ఎదురుగా ఖాళీగా వస్తున్న కోళ్ల వ్యాను ఢీకొంది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన రామవెంకటకృష్ణప్రసాద్ అక్కడికక్కడే మృతిచెందాడు. తండ్రి నూకరాజు, తల్లి నూకరత్నం తీవ్రంగా గాయపడ్డారు. ఆ సమయంలో అటుగా వెళ్తు న్న ఐటీడీఏ ఏపీడీ టి.విశ్వనాథం స్పందించి అంబులెన్సుకు ఫోన్ చేయగా అది రావడం ఆలస్యం అవుతుందని భావించి గాయపడిన నూకరత్నం, నూకరాజును ఆటోలో కిమ్స్ ఆసుపత్రికి తరలించారు. ముమ్మిడివరం ఎస్ఐ టి.జ్వాలాసాగర్ కేసు నమోదుచేసి దర్యాప్తు చేపట్టారు. ఈ సందర్భంగా ఏపీడీ విశ్వనాథం మాట్లాడుతూ ప్రమాదాలు ఎలా జరుగుతాయో ముందుగా ఎవరూ ఊహించలేమని, మనవంతు జాగ్రత్తలు పాటించాలన్నారు. వెంకటకృష్ణప్రసాద్ హెల్మెట్ ధరించకపోవడం వల్లే మృత్యువాతకు గురయ్యాడన్నారు.

# ప్రాణం కోసం పోరాటం



గజపతినగరం (విజయనగరం) అక్టోబరు23(సందేశం టైమ్స్): మారు మూల పల్లెలో అనారోగ్యం బారిన పడిన వృద్ధురాలిని కుటుంబ సభ్యులు, గ్రామస్తులు ఆస్పత్రికి తరలించేందుకు ప్రాణాలు తెగించి చంపావతి నది దాటించారు. ఈ ఘటన విజయనగరం జిల్లా గజపతినగరం మండల కేంద్రానికి సుమారు ఎనిమిది కిలోమీటర్ల దూరంలోని మర్రివలస గ్రామంలో చోటు చేసుకుంది. గత కొంతకాలంగా భారీ వర్షాలకు ఆంధ్ర జలాశయం నీటిమట్టం పెరగడంతో రెండురోజుల కిందట గేట్లు ఎత్తారు. నది దాటేందుకు బ్రిడ్జి లేకపోవడంతో మర్రివలస గ్రామానికి ఇతర గ్రామాలతో సంబంధాలు తెగిపోయాయి. ఇదే సమయంలో ఆ గ్రామానికి చెందిన ముగడ రమణమ్మ (70) అకస్మాత్తుగా అనారోగ్యం పాలయ్యారు. ఈ నేపథ్యంలో ప్రమాదమని తెలిసినప్పటికీ ఆస్పత్రికి తరలించేందుకు తన ఇద్దరి కుమారులతో పాటు గ్రామస్తులు మంచంపై ఆమెను పడుకోబెట్టి ఉధృతంగా నడుములోతున ప్రవహిస్తున్న చంపావతి అవతల ఒడ్డుకు తీసుకువెళ్లారు. అక్కడి నుంచి 108 వాహనంలో విజయనగరం సర్వజన ఆస్పత్రికి తరలించి ఆమె ప్రాణాలు కాపాడారు.

# మృతదేహంతో పోలీస్టేషన్ వద్ద నిరసన



అక్టోబరు23(సందేశం టైమ్స్):ఆకివీడు సుమారు నెల రోజుల క్రితం కనిపించకుండా పోయిన వ్యక్తి మృతదేహం లభించడంతో ఆ కుటుంబీకులు ఒక్కసారి ఖంగుతున్నారు. ఇది ఆత్మహత్య కాదని అతని మృతి పట్ల అనుమానాలు ఉన్నాయని, తమకు న్యాయం చేయాలంటూ పోలీస్ స్టేషన్ ముందు మృతుని కుటుంబీకులు నిరసన తెలిపారు. వివరాల్లోకి వెళితే స్థానిక పోలీస్ స్టేషన్‌లో గత నెల 19వ తేదీన చినకాపవరానికి చెందిన కొదామ మార్కరాజు (35) కనిపించడం లేదంటూ అతని కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేశారు. మార్కరాజు చినకాపవరంలోని నిర్వహిస్తున్న తన బేకరీని రాత్రి 9 గంటలకు మూసివేసి స్నేహితులతో కలిసి బయటకెళ్లాడని, తిరిగి కనిపించలేదని 24వ తేదీ పోలీస్‌స్టేషన్లో కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేశారు. ఆ మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. అయితే మార్కరాజు నెల రోజుల తరువాత అనగా ఈనెల 22వ తేదీ బుధవారం స్థానిక రైల్వేస్టేషన్ క్యాబిన్ రోడ్డు వద్ద పురుగుల మందు తాగినట్లు అటుగా వెళ్తున్న ఓ వ్యక్తి తమకు ఫోన్ చేశాడని కుటుంబ సభ్యులు అంటున్నారు. వెంటనే అపస్మారక స్థితిలో ఉన్న మార్కరాజును ప్రభుత్వాసుపత్రికి తీసుకెళ్లామని, మెరుగైన వైద్యం కోసం ఏలూరు తీసుకువెళ్లాలని డాక్టర్లు చెప్పారని, భీమవరం వర్మ హాస్పటల్‌కు తీసుకెళ్లామని, పరిస్థితి బాగోకపోవడంతో అక్కడ నుంచి విజయవాడ ఆస్పత్రి తీసుకు వెళ్తుండగా మార్గమధ్యంలో అతను మృతి చెందాడని తెలిపారు. మార్కరాజు మృతిపట్ల అనుమానాలు ఉన్నాయని, అతనికి ఎవరో కావాలని పురుగుల మందు తాగించారని తెలిపారు. విచారణ జరిపి న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. సిఐ జగదీశ్వరరావు బంధువులకు సద్ది చెప్పి న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో వారు నిరసన విరమించారు. అనంతరం పోలీసులు మృతదేహాన్ని భీమవరం పోస్టుమార్టానికి పంపారు. ఎస్ఐ నాగరాజ్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# 'విద్యుత్'కు అంతరాయం లేకుండా చర్యలు : మంత్రి గొట్టిపాటి రవి



అమరావతి బ్యూరో అకఅక్టోబరు23(సందేశం టైమ్స్):వర్ష ప్రభావిత ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా చర్యలు చేపట్టాలని అధికారులను ఇంధనశాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆదేశించారు. రాష్ట్ర వ్యాప్తంగా వర్షాలపై డిస్కమ్‌ల సిఎమ్‌డిలతో ఆయన టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. గురువారం ఈదురుగాలులతో కూడిన వర్షాలు పడే అవకాశం ఉందన్న సమాచారంతో అధికారులు మరింత సన్నద్ధంగా ఉండాలని సూచించారు. ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. కూలిన కరెంటు స్థంభాల పునరుద్ధరణకు సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సిఎమ్‌డిలు శివ శంకర్, ఐ పృథ్వీతేజ్, పుల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసీ మహిళల హక్కులు, రక్షణకు పోరాటాలు




అరకులోయ రూరల్ అక్టోబరు23(సందేశం టైమ్స్): గిరిజన ప్రాంతంలో ఆదివాసి మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలపై సమరశీల పోరాటాలు నిర్వహించాలని ఐద్వా జాతీయ కమిటీ కోశాధికారి ఎస్ పుణ్యవతి కార్యకర్తలకు పిలుపునిచ్చారు.అరకులోయ మండల కేంద్రంలోని ఆదివాసి గిరిజన సంఘం భవనంలో రెండు రోజులు పాటు ఐద్వా మహిళా సంఘం జిల్లా స్థాయి విద్యా వైజ్ఞానిక శిక్షణ తరగతులు నిర్వహించారు. ఐద్వా జాతీయ కమిటీ కోశాధికారి ఎస్ పుణ్యవతి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కార్పొరేట్ కంపెనీలు గిరిజన ప్రాంతంలో చొరబడి హక్కులు, చట్టాన్ని ఉల్లంఘించి సంపదను కొల్లగొట్టాలనే ఆలోచనతో ఉన్నారని, వారిని తరిమి కొట్టాలని పిలుపునిచ్చారు. కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలో తెలుగుదేశం రెండు పార్టీలు కార్పొరేట్లకు అనుకూలంగా ఉన్నాయని, దీన్ని గమనించాలన్నారు.మహిళలు ఎదు ర్కొంటున్న సమస్యలపై ఐద్వా పోరాడుతుందని తెలిపారు. మహిళల్లో ప్రశ్నించేతత్వం రావాలని చెప్పారు. మహిళలు హక్కులు, చట్టాలు తెలుసుకోవాలని తెలిపారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం మహిళలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. గిరిజన ప్రాంతంలో నేటికీ విద్య,వైద్యం మహిళలకు అందిన దాఖలు లేదని, నేటికీ గర్భిణీలను డోలిమోతలతోనే ఆస్పత్రికి తరలించవలసిన పరిస్థితి ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా గిరిజన మహిళా సంఘం జిల్లా కార్యదర్శి ఎస్ హేమావతి, జిల్లా నాయకులు వివి జయ, జిల్లా ఉపాధ్యక్షులు దేవుడమ్మ, జిల్లా సహాయ కార్యదర్శి శశికళ తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాల కారణంగా నేడు కృష్ణా జిల్లాలో పాఠశాలలకు సెలవు



-కలక్టరేట్ (కృష్ణా అక్టోబరు23(సందేశం టైమ్స్): కృష్ణా జిల్లాలో భారీ వర్షాల కారణంగా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు గురువారం సెలవు దినంగా ప్రకటిస్తున్నట్లు జిల్లా విద్యాధికారి పివిజే రామారావు ఒక ప్రకటనలో తెలిపారు.

# ఎన్‌టిఆర్ వైద్య సేవ ఆస్పత్రుల ధర్నా




అమరావతి బ్యూరోఅక్టోబరు23(సందేశం టైమ్స్): పెండింగ్‌లో ఉన్న బకాయిలను విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ స్పెషాలిటీ హాస్పిటల్స్ అసోసియేషన్ (ఆషా) గురువారం ధర్నా నిర్వహించనుంది. బకాయిల విడుదల కోసం ఎన్‌టిఆర్ వైద్య సేవ నెట్‌వర్క్ హాస్పిటల్స్ 13 రోజుల నుంచి ఉచిత వైద్య సేవలను నిలిపివేశాయి. రాష్ట్ర ప్రభుత్వం నుంచి కనీస స్పందన లేకపోవడంతో తమ ఉద్యమాన్ని ఉధృతం చేస్తున్నామని ఆషా వెల్లడించింది. గురువారం జరిగే ధర్నాకు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని నెట్‌వర్క్ హాస్పిటల్స్, ఐఎంఎ, ఎపిఎన్ఎ, ఎపి జూడా, ఎపి ప్రభుత్వ డాక్టర్స్ అసోసియేషన్ నుంచి ప్రతినిధులు హాజరవుతారని పేర్కొంది. అయితే ఎన్‌టిఆర్ వైద్య సేవ అనుబంధ (నెట్‌వర్క్) ఆస్పత్రుల బకాయిల్లో రూ.250 కోట్లను ప్రభుత్వం బుధవారం విడుదల చేసింది. త్వరలో మరో రూ.250 కోట్లు చెల్లించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని వైద్యారోగ్యశాఖ కార్యదర్శి సౌరభ్ గౌర్ ఒక ప్రకటనలో తెలిపారు. రోగులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా వైద్య సేవల్ని కొనసాగించాలని ఎపి సూపర్ స్పెషాలిటీ హాస్పటల్స్ అసోసియేషన్, ఇతర సంఘాల ప్రతినిధులను కోరారు. కాగా, రాష్ట్ర ప్రభుత్వం నుంచి సుమారు రూ.3 వేల కోట్ల బకాయిల వరకు ఆస్పత్రులకు రావాల్సి ఉంది. అసోసియేషన్‌తో రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం చర్చలు నిర్వహించి రూ.250 కోట్లు విడుదల చేస్తామని వెల్లడించింది. బకాయి నిధుల విడుదలపై రాష్ట్ర ప్రభుత్వం రోడ్‌మ్యాప్ విడుదల చేయాలని అసోసియేషన్ డిమాండ్ చేసింది. చర్చలు విఫలం కావడంతో ధర్నాకు ఆషా పిలుపునిచ్చింది.

# పోచారం కాల్పుల కేసులో పోలీసుల పురోగతి



హైదరాబాద్, అక్టోబరు23(సందేశం టైమ్స్)::మేడ్చల్ జిల్లాలోని పోచారం కాల్పుల కేసులో రాచకొండ పోలీసులు పురోగతి సాధించారు. ఈ కేసుకు సంబంధించి ముగ్గురు నిందితులను కాప్స్ అదుపులోకి తీసుకున్నారు. ప్రస్తుతం మరో నిందితుడు పరారీలో ఉన్నాడు. నేటి (గురువారం) ఉదయం 11:30 గంటలకు నిందితుల్ని మీడియా ఎదుట ప్రవేశపెట్టనున్నారు పోలీసులు. మీడియా సమావేశంలో ఈ కేసుకు సంబంధించి పూర్తి వివరాలను రాచకొండ సీపీ సుధీర్ బాబు వెల్లడించనున్నారు. ఇబ్రహీం అనే వ్యక్తి గోవులను పక్క రాష్ట్రాలకు తరలిస్తుండగా... ఈ విషయంపై గోరక్షన్ దళ్‌కు ప్రశాంత్ అలియాస్ సోను సింగ్ సమాచారం ఇచ్చాడు.గడిచిన 10 రోజుల్లో నాలుగు సార్లు ఇబ్రహీం తరలిస్తున్న గోవులను పట్టుకున్నాడు ప్రశాంత్. ఈ క్రమంలో ప్రశాంత్‌పై తీవ్ర ఆగ్రహంతో ఉన్న ఇబ్రహీం పక్కా ప్లాన్ అతడిపై అటాక్ చేశాడు. శ్రీనివాస్ అనే వ్యక్తి ద్వారా మాట్లాడుకుందామని ప్రశాంత్‌ను పిలిపించాడు ఇబ్రహీం. కానీ ఇరువురి మధ్య మాటామాట పెరగడంతో ప్రశాంత్‌పై ఇబ్రహీం కాల్పులు జరిపాడు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి నిందితులను పట్టుకున్నారు.మరోవైపు తీవ్రంగా గాయపడిన ప్రశాంత్‌ను స్థానికులు సికింద్రాబాద్ యశోదా హాస్పిటల్‌కు తరలించారు. ఈ క్రమంలో అతడికి వైద్యులు ఆపరేషన్ చేశారు. దాదాపు 6 గంటల పాటు ఆపరేషన్ చేసి బుల్లెట్ బయటకు తీశారు యశోదా వైద్యులు. డాక్టర్ ప్రసాదరావు, సతీష్ నేతృత్వంలో ఆపరేషన్ కొనసాగింది. ఆపరేషన్ అనంతరం ప్రశాంత్‌ను 48 గంటల పాటు అబ్జర్వేషన్‌లో ఉంచనున్నారు. అబ్జర్వేషన్ పూర్తయిన తర్వాత ప్రశాంత్‌కు మరో సర్జరీ అవసరం ఉంటుందని వైద్యులు సూచిస్తున్నారు. ప్రస్తుతం ప్రశాంత్ సింగ్ ఆరోగ్యం నిలకడగా ఉందని వైద్యులు తెలియజేశారు.

# పీఈటీ టీచర్‌పై విద్యార్థి సంఘాల దాడి




భూపాలపల్లి, అక్టోబరు23(సందేశం టైమ్స్): జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేటు పాఠశాలలో పనిచేస్తున్న పీఈటీ టీచర్ పై భజరంగ్ దళ్, ఏబీవీపీ విద్యార్థి సంఘాల దాడి చేశారు. విద్యార్థినుల పట్ల పీఈటీ అసభ్యంగా ప్రవర్తిస్తున్నాడని ఆరోపిస్తూ భజరంగ్ దళ్, ఏబీవీపీ నాయకులు దాడికి దిగారు. పీఈటీ విద్యార్థినుల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తున్నాడని ఆరోపణల నేపథ్యంలో దాడి చేశారు. ఈ ఘటనపై పోలీస్ స్టేషన్ లో కేసు నమోదయింది.

# సరిహద్దులోని ఆర్టీఏ చెక్‌పోస్టుల మూసివేత




కోదాడ రూరల్ / నాగార్జునసాగర్ / దామరచర్ల, అక్టోబరు23(సందేశం టైమ్స్):రాష్ట్ర సరిహద్దుల్లో ఉన్న ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని ఆర్టీఏ చెక్‌పోస్టులను నుంచి మూసివేశారు. తెలంగాణ రాష్ట్ర సరిహద్దుల్లోని 15 చెక్‌పోస్టులను మూసివేయాలని రాష్ట్ర రవాణా శాఖ ఆదేశాలు జారీ చేసింది. ఆ మేరకు బుధవారం సాయంత్రం ఐదు గంటలకు నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ హిల్‌కాలనీ వద్ద ఉన్న ఆర్టీఏ చెక్‌పోస్టును మూసివేసి ఇక్కడ ఉన్న కార్యాలయ సామాగ్రిని ఆటోలో నల్లగొండ ఆర్టీఏ కార్యాలయానికి తరలించారు. చెక్‌పోస్టును మూసివేస్తున్నట్లు ఓ ఫ్లెక్సీని ఏర్పాటు చేశారు. ఇక నుంచి ఇతరరాష్ట్రాల నుంచి తెలంగాణకు వచ్చే ట్రాన్సపోర్ట్ వాహనాల చలాన్లు ఆనలైన ద్వారా చెల్లించాలని ప్రకటనలో పేర్కొన్నారు. అదేవిధంగా దామరచర్ల మండలం వద్ద ఉన్న చెక్‌పోస్టును మూసివేసి ఫర్నీచర్‌ను, సామాగ్రిని జిల్లా కార్యాలయానికి తరలించారు. ప్రస్తుతం రవాణాలావాదేవీలను పూర్తిస్థాయిలో ఆనలైన ద్వారా నిర్వహిస్తున్న నేపథ్యంలో చెక్‌పోస్టును మూసివేస్తున్నట్లు అసిస్టెంట్ ఎంవీఐ సతీష్ తెలిపారు. సూర్యాపేట జిల్లా కోదాడ మండలం నల్లబండగూడెం వద్ద అంతర్రాష్ట్ర ఆర్టీఏ చెక్‌పోస్టునూ మూసివేశారు. ఇక్కడి సామాగ్రిని, రికార్డులు, ఫర్నీచర్, కంప్యూటర్లను నల్లగొండ ఆర్టీఏ కార్యాలయానికి తరలిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఇదిలా ఉండగా తెలంగాణరాష్ట్రం ఏర్పాటైన ఏడాదిన్నర తర్వాత అంతర్రాష్ట్ర చెక్‌పోస్టులను అప్పటి ప్రభుత్వం ఏర్పాటుచేసింది. ఆంధ్రప్రదేశ రాష్ట్రంతో పాటు ఇతరరాష్ట్రాలకు చెందిన వాహనాలు తెలంగాణలోకి రావాలంటే ట్యాక్స్ చెల్లించాల్సి ఉంటుంది. అయితే ఇక్కడ చెల్లించే ట్యాక్స్‌లను ప్రభుత్వం ఆనలైనలోనూ చెల్లించే విధానం తీసుకువచ్చింది. దీంతో చెక్‌పోస్టులను ఎత్తివేత తప్పలేదని అధికారులు తెలిపారు.

# చందమామను తాకాలి...
# మార్స్‌పైకి వెళ్లాలన్నది నా కల..




హైదరాబాద్ సిటీ:అక్టోబరు23(సందేశం టైమ్స్):తన వయసు పిల్లలకు పూర్తిగా భిన్నం. అంతరిక్ష రహస్యాలను శోధిస్తోంది. పోస్ట్ డాక్టోరల్ శాస్త్రవేత్తలతో కలిసి పరిశోధనలు. ఇటీవలే కెనడియన్ ఆర్కిటిక్ మిషన్‌ను విజయవంతంగా పూర్తి చేసింది. ఇండియాలో అతి పిన్న వయసు అనలాగ్ ఆస్ట్రోనాట్‌గా గుర్తింపు పొందింది. 2026లో నిర్వహించబోయే నాసా స్పేస్ ట్రైనింగ్ ప్రోగ్రామ్‌కూ ఎంపికైంది. “చందమామను తాకాలి... మార్స్ పై ఆవాసం ఏర్పరుచుకోవాలన్నది నా కల అని” చెబుతున్నది. బయోఇన్‌స్పైర్డ్ ఫ్రాంటియర్స్ 2025 సదస్సులో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సదస్సులో పాల్గొన్న చిన్నారిని పలుకరించింది. పలు ఆసక్తికర విషయాలను వెల్లడించింది..పుట్టి పెరిగిందంతా చెన్నైలోనే. ప్రస్తుతం 8వ తరగతి చదువుతున్నది. ప్రపంచంలోనే అతి పిన్న ఆస్ట్రోనాట్ ట్రైనీ. పలు అనలాగ్ మిషన్స్ పూర్తి చేసింది. అనలాగ్ మిషన్స్ అంటే వ్యోమగాములు చేసే అన్ని పనులు చేస్తున్నట.మార్స్ పైకి వెళ్లాలన్నది తన కల. దీనిలో భాగంగా కెనడియన్ ఆర్కిటిక్ మిషన్‌ను పూర్తి చేసింది. అతి పిన్న వయస్కురాలిగా నిలిచింది. దాదాపు 15 రోజులక్కడ ఉన్నారు. అక్కడకు వెళ్లిన మొదటి భారతీయురాలు తాను. అలాగే ఈ మిషన్‌ను పూర్తి చేసిన ప్రపంచంలోనే అతి చిన్న వయస్కురాలు కూడా. ఎందుకీ మిషన్ అంటే, మార్స్ తరహా వాతావరణం ఈ దీవులలో ఉంటుంది. ఇప్పుడు ఇండియన్ స్పేస్ రీసెర్చ్ ఆర్గనైజేషన్ (ఇస్రో)తో అతి సన్నిహితంగా పనిచేస్తున్నారు. నాసా, ఈసాలతో కూడా కలిసి పనిచేస్తున్నారు.%– ఇంటర్నేషనల్ మార్స్ సొసైటీ వారు ఎంపిక చేసిన బృందంలో సభ్యురాలిగా తాను కూడా డీవోన్ ఐల్యాండ్ వెళ్లారు. 14 మిలియన్ సంవత్సరాల క్రితం ఏర్పడితే ఉల్కా ప్రభావిత భాగం. అక్కడ తాను నీటి నమూనాలు తీసుకుని, మైక్రోబ్స్ కోసం శోధించారు.ఈ ఆర్కిటిక్ మిషన్‌కు తన ఆసక్తి, చేసిన పరిశోధనలకు ప్రతిఫలం. తొమ్మిది సంవత్సరాలుగా తాను ఇదే పనిలో ఉన్నారు.. తన నాలుగవ యేటా నుంచి అంతరిక్షం గురించి తెలుసుకునే ప్రయత్నం చేస్తున్నారు.ఐదేళ్లుగా నాసా ప్రోగ్రామ్‌లను అన్వేషిస్తూనే ఉన్నారు.. వారి శాటిలైట్ చిత్రాలను విశ్లేషించడం, ఐఎస్ఎస్ చిత్రాలను విశ్లేషించడం చేశారు. ఆసక్తి, నూతన సాంకేతికతలలో నైపుణ్యం చూసి వారు 2026లో నాసా ప్రోగ్రామ్‌కు ఆఫర్ ఇచ్చారు. అయితే తాను మూడు పుస్తకాలు రాశారు. మొదటిది ‘ఇనియా ఇన్ ఇన్ఫినైట్ యూనివర్స్’. రెండవది ‘ఎవిడెన్స్ ఆఫ్ వాటర్ ఆన్ మార్స్’, మరోటి ‘వాటర్ ఆన్ మూన్’. మొదటి పుస్తకాన్ని తన తొమ్మిదేళ్ల వయసులో రాయగా, మూడవ పుస్తకం 13వ యేటా రాశారు.“మరో మూడు, నాలుగేళ్లలో అంతరిక్షంలోకి కచ్చితంగా వెళ్తాను. దీనికోసమే శిక్షణ తీసుకోబోతున్నా. నాకు మార్స్‌కు వెళ్లాలనేది కల. వెళ్లడమే కాదు, అక్కడే ఆవాసం ఏర్పరుచుకోవాలని కోరుకుంటున్నా. కమర్షియల్ ఆస్ట్రోనాట్ విభాగంతో పాటుగా అన్ని విధాల అవకాశాలను చూస్తున్నా. నా ప్లాన్ అయితే ముందు లో ఎర్త్ ఆర్బిట్ చేరుకోవాలి, ఆ తరువాత చంద్రుడిని ముద్దాడాలి.. చివరకు మార్స్ చేరాలనేది నా ప్రణాళిక. అది సాధిస్తాననే నమ్మకం ఉంది. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇప్పటికిప్పుడు అంతరిక్షంలోకి వెళ్లడానికి నా వయసు సరిపోదు. మరో మూడు నాలుగేళ్లలో ఆ అర్హత వస్తుంది. ఎందరో వ్యోమగాములను కలిశాను. భారతదేశపు తొలి వ్యోమగామి రాకేష్ శర్మ నాకు స్ఫూర్తి. ఆయనను ఇటీవలే ఆయనను కలిశాను. నీ కల సాకారం చేసుకోవడానికి కష్టపడు. పట్టు వదలవద్దు అని ఆయన చెప్పారు.

# పోలీస్ అమరుల త్యాగాలు వెలకట్టలేనివి



గద్వాల క్రైం,అక్టోబరు23(సందేశం టైమ్స్): పోలీస్ అమరవీరుల త్యాగాలు వెలకట్టలేనివని, పోలీస్ అమరవీరుల సంస్మరణ కార్యక్రమంలో వారి త్యాగాలను స్మరించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఎస్పీ శ్రీనివాసరావు అన్నారు. పోలీస్ అమరవీరుల సంస్మ రణ దినాన్ని పురస్కరించుకొని ఫ్లాగ్‌డే ఈవెంట్‌లో భాగంగా బుధవారం జిల్లా పోలీస్, బీచుపల్లి 10వ బెటాలియన్ పోలీసులు సం యుక్తంగా నిర్వహించిన బైక్‌ర్యాలీని జిల్లా పోలీస్ కార్యాలయంలో జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ఎస్పీ బైక్ నడిపి పోలీసులను ఉత్సాహపరిచారు. ర్యాలీలో అదనపు ఎస్పీ శంకర్, బీచుపల్లి 10వ బెటాలియన్ కమాండెంట్ జయరాజ్, డీఎస్పీ మొగిలయ్య, సాయుధ దళ డీఎస్పీ నరేందర్‌రావు తదితరులు ఉన్నారు

# ఒక భారతీయుడు చనిపోయాడు.. మాకు యుద్ధం చేయాలని లేదు.. హైదరాబాదీ యువకుడి ఆవేదన




అక్టోబరు23(సందేశం టైమ్స్):నాతో శిక్షణ పొందిన 25 మందిలో 17 మంది మరణించారు. వారిలో ఒక భారతీయుడు కూడా ఉన్నాడు. మేం యుద్ధ రంగంలోకి వెళ్లడానికి నిరాకరించాం. వారు మమ్మల్ని బెదరిస్తున్నారు’ అంటూ రష్యా–ఉక్రెయిన్ యుద్ధంలో చిక్కుకున్న ఓ తెలుగు యువకుడు ఆవేదన వ్యక్తం చేశాడు. ఓ సెల్ఫీ వీడియోను షూట్ చేసి సోషల్ మీడియాలో పోస్ట్ చేశాడు. మెరుగైన భవిష్యత్తు కోసం రష్యా వెళ్లిన హైదరాబాద్ వాసి మహమ్మద్ అహ్మద్ (37)కు ఊహించని కష్టం ఎదురైంది ఉక్రెయిన్‌తో యుద్ధం చేస్తున్న రష్యా ఆర్మీ తరఫున బలవంతంగా ఫైట్ చేయాల్సి వస్తోంది. అతడి పరిస్థితిని అతడి భార్య భారత విదేశాంగ శాఖకు వివరించడంతో ఈ ఘటన వెలుగులోకి వచ్చింది. ముంబైకి చెందిన ఓ ఏజెంట్ మాటలు నమ్మి ఈ ఏడాది ఏప్రిల్ 25న అహ్మద్ రష్యాకు వెళ్లాడు. అయితే, అక్కడికి వెళ్లాక అతడిని మోసం చేసి రష్యా సైన్యానికి అప్పగించారు. అహ్మద్‌తో పాటు మరో 30 మందికి రష్యా సైన్యం కొన్ని రోజుల పాటు సైనిక శిక్షణ ఇచ్చింది. అనంతరం, ఉక్రెయిన్‌తో యుద్ధం చేయాలంటూ అహ్మద్‌తో పాటు 26 మందిని ఇటీవల సరిహద్దులకు తరలించింది (నా కాలికి గాయం అయింది. ప్లాస్టర్ వేశారు. నేను నడవలేకపోతున్నాను. దయచేసి నన్ను ఇక్కడికి (రష్యా) పంపిన ఏజెంట్‌ను శిక్షించండి. అతడు నన్ను చిక్కుల్లో పడేశాడు. 25 రోజులు పని లేకుండా నన్ను ఇక్కడ కూర్చోబెట్టాడు. నేను పని అడుగుతూనే ఉన్నాను. కానీ ఫలించలేదు. రష్యాలో ఉద్యోగం ముసుగులో నన్ను బలవంతంగా యుద్ధంలోకి లాగారు” అని సెల్ఫీ వీడియోలో అహ్మద్ పేర్కొన్నాడు అహ్మద్ భార్య గత వారం మజ్లీస్ పార్టీ అధ్యక్షుడు అసదుద్దీన్ ఒవైసీని సంప్రదించి, అహ్మద్‌ను తిరిగి హైదరాబాద్‌కు తీసుకురావడానికి సహాయం చేయమని అభ్యర్థించారు (%×అఁఱఖఅ ఎఱస్త్రతీఖత్ ంశీశ్రీఁఱవతీం%). దీంతో అహ్మద్‌ను తిరిగి తీసుకురావడం గురించి ఒవైసీ విదేశాంగ మంత్రిత్వ శాఖ, రష్యాలోని భారత రాయబార కార్యాలయానికి విజ్ఞప్తి చేశారు. మాస్కోలోని భారత రాయబార కార్యాలయం వెంటనే స్పందించి అహ్మద్ వివరాలను రష్యన్ అధికారులకు తెలిపింది. త్వరలోనే అహ్మద్ విడుదలవుతాడని ఆశాభావం వ్యక్తం చేసింది.

# ప్రజల నమ్మకాన్ని వమ్ముచేయను



గద్వాల న్యూటౌన్, అక్టోబరు23(సందేశం టైమ్స్): తన నియోజకవర్గ ప్రజల నమ్మకాన్ని వమ్ముచేయ ను, గద్వాల అభివృద్ధి కోసం ఎవరి దగ్గర అయిన తలవంచి పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నానని ఎమ్మె ల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి అన్నారు.ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గద్వాల నియోజకవర్గంలోని రహదారుల పునరుద్ధరణకు హామ్ అండ్ అర్‌ఆండ్‌బీ ద్వారా రూ. 316.45 కోట్లు నిధులు మంజూరైనట్లు తెలిపారు. ఇందులో హామ్(హైబ్రీడ్ యాన్యుటీ మోడల్) ద్వారా గద్వాల నియోజక వర్గంలో పంచాయతీ రోడ్లకు రూ. 154 కోట్ల నిధులు మంజూరు అయ్యావన్నారు. అలాగే గద్వాల నియోజకవర్గంలోని హామ్ ద్వారా ఆర్‌ఆండ్‌బీ రోడ్లు కు సంబంధించి రూ.162.45 కోట్లు మంజూరు అయి నట్లు ఆయన తెలిపారు. 3,4 నెలల్లోనే రోడ్ల నిర్మా ణ పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామ న్నారు. అలాగే గద్వాల నియోజక వర్గ అభివృద్ధిలో భాగంగా నవంబరు 25న రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి నర్సింగ్ కళాశాల ప్రారంభిస్తారని, అలాగే రూ.80 కోట్లతో మెడికల్ కళాశాల భవన నిర్మాణాని కి భూమి పూజ చేస్తారని తెలిపారు. కొందరు పనికట్టుకొని విమర్శలు చేస్తున్నారని, వారికి విమర్శలు చేయడం తప్ప ఇంకా ఏమి చేతకాదన్నారు. ఏది ఏమైనా ప్రజల అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తానన్నారు. సమావేశంలో సీనియర్ నాయకుడు గడ్డం కృష్ణారెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ వెంకట్రాములు, జడ్పీటీసీ మాజీ సభ్యుడు ప్రభాకర్‌రెడ్డి, మాజీ ఎంపీపీలు ప్రతాప్‌గౌడు, విజయ్, మాజీ మునిసిపల్ చైర్మన్ బాబర్, నాయకులు తదితరులు ఉన్నారు.




# క్రీడావార్తలు




## నిలబడిన రోహిత్..
## హాఫ్ సెంచరీతో ఆదుకున్న హిట్ మ్యాన్..



ఆడిలైడ్‌లో జరుగుతున్న మ్యాచ్‌లో హిట్ మ్యాన్ రోహిత్ శర్మ తన క్లాస్ వెలికి తీశాడు. జట్టుకు అవసరమైన సమయంలో కీలక ఇన్నింగ్స్ ఆడుతున్నాడు. 17 పరుగులకే రెండు వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడిన జట్టును తను అనుభవంతో ఆదుకున్నాడు. శ్రేయస్ అయ్యర్‌తో కలిసి మూడో వికెట్‌కు అజేయంగా వంద పరుగులు జోడించాడు. దీంతో టీమిండియా ప్రస్తుతం 27 ఓవర్లలో రెండు వికెట్లు కోల్పోయి 117 పరుగులు చేసింది టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన భారత్‌కు ఆదిలోనే ఎదురుదెబ్బ తగిలింది. కెప్టెన్ శుభ్‌మన్ గిల్ 9 పరుగులు మాత్రమే చేసి జేవియర్ బౌలింగ్‌లో అవుటయ్యాడు. ఆ తర్వాత క్రీజులోకి వచ్చిన స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ మరోసారి పరుగులేమీ చేయకుండా వెనుదిరిగాడు. దీంతో 17 పరుగులకే భారత్ రెండు వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. ఆ దశలో రోహిత్ (62 నాటౌట్), శ్రేయస్ అయ్యర్ (42 నాటౌట్) సమయోచితంగా ఆడుతూ స్కోరుబోర్డును ముందుకు నడిపించారు %సూపర్ ఫామ్‌లో ఉన్న ఆస్ట్రేలియా బ్యాటర్లను కట్టడి చేయాలంటే భారత్ కనీసం 280 పరుగులు చేయాల్సిందే అప్పుడే విజయంపై ఆశలు సజీవంగా ఉంటాయి. ఇప్పటికే తొలి వన్డేలో ఓడిపోయిన టీమిండియా ఈ మ్యాచ్‌లో కూడా ఓడిపోతే సిరీస్‌పై ఆశలు వదులుకోవాల్సిందే.

## రాణించిన రోహిత్, అయ్యర్..
## ఆస్ట్రేలియా టార్గెట్ 265..




హిట్ మ్యాన్ రోహిత్ శర్మ (73), శ్రేయస్ అయ్యర్ (61) రాణించడంతో ఆడిలైడ్‌లో జరుగుతున్న రెండో వన్డే మ్యాచ్‌లో టీమిండియా కాస్త మెరుగైన స్థితిలో నిలిచింది. అక్షర్ పటేల్ (44) కూడా కీలక ఇన్నింగ్స్‌తో ఆదుకోవడంతో టీమిండియా నిర్ణీత 50 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 264 పరుగులు చేసింది. ఆస్ట్రేలియా ముందు 270 పరుగుల టార్గెట్ ఉంచింది టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన భారత్‌కు ఆదిలోనే ఎదురుదెబ్బ తగిలింది. కెప్టెన్ శుభ్‌మన్ గిల్ 9 పరుగులు మాత్రమే చేసి జేవియర్ బౌలింగ్‌లో అవుటయ్యాడు. ఆ తర్వాత క్రీజులోకి వచ్చిన స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ మరోసారి పరుగులేమీ చేయకుండా వెనుదిరిగాడు. దీంతో 17 పరుగులకే భారత్ రెండు వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. ఆ దశలో రోహిత్ (73), శ్రేయస్ అయ్యర్ (61) సమయోచితంగా ఆడుతూ స్కోరుబోర్డును ముందుకు నడిపించారు మూడో వికెట్‌కు 118 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పారు.

రోహిత్, అయ్యర్ జోడీ కుదురుకోవడంతో భారీ స్కోరు ఖాయమనుకున్న దశలో మిచెల్ స్టార్క్ దెబ్బకొట్టాడు. రోహిత్‌ను అవుట్ చేశాడు. ఆ తర్వాత టీమిండియా క్రమం తప్పకుండా వికెట్లు కోల్పోయింది. అక్షర్ పటేల్ అర్ధశతకానికి చేరువలో అవుట్ అయ్యాడు. చివర్లో హర్షిత్ రాణా (24) కీలక పరుగులు చేశాడు. దీంతో భారత్ నిర్ణీత 50 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 264 పరుగులు చేసింది. ఆస్ట్రేలియా బౌలర్లలో ఆడమ్ జంపా నాలుగు వికెట్లు, జేవియర్ మూడు వికెట్లు, మిచెల్ స్టార్క్ రెండు వికెట్లు దక్కించుకున్నారు.

## టాస్ మళ్లీ ఆస్ట్రేలియాదే..
## మొదటి బ్యాటింగ్ ఎవరిదంటే..



ఆస్ట్రేలియాలో మూడు వన్డేల సిరీస్‌లో భాగంగా ఈ రోజు ఆడిలైడ్‌లో రెండో వన్డే మ్యాచ్ జరగబోతోంది. మొదటి వన్డేలో ఘోర ఓటమిని చవిచూసిన టీమిండియా ఈ మ్యాచ్‌లో ఎలాగైనా గెలిచి సిరీస్‌పై ఆశలు సజీవంగా ఉంచుకోవాలని కృతినిశ్చయంతో ఉంది. శుభ్‌మన్ గిల్ సారథ్యంలోని టీమిండియా దాదాపు ఏడు నెలల సుదీర్ఘ విరామం తర్వాత ఓ వన్డే సిరీస్ ఆడుతోంది. ఈ నేపథ్యంలో ఈ రోజు ఆడిలైడ్‌లో రెండో వన్డే మ్యాచ్ ప్రారంభం కాబోతోంది ఈ వన్డే సిరీస్‌లో ఆస్ట్రేలియా జట్టుకు మిచెల్ మార్ష్ సారథ్యం వహించనున్నాడు. టాస్ గెలిచిన ఆసీస్ కెప్టెన్ మిచెల్ మార్ష్ బౌలింగ్ ఎంచుకున్నాడు దీంతో టీమిండియా బ్యాటింగ్‌కు రెడీ అవుతోంది. మొదటి మ్యాచ్ ఆడిన జట్టుతోనే భారత్ బరిలోకి దిగుతోంది. వాతావరణం బాగుందని, మెరుగ్గా ఆడి ఆస్ట్రేలియా ముందు భారీ లక్ష్యం ఉంచుతామని కెప్టెన్ గిల్ పేర్కొన్నాడు. అయితే టాస్ గెలిచి ఉంటే తాము కూడా బౌలింగే ఎంచుకునేవారమన్నాడు. భారత్: రోహిత్ శర్మ, శుభ్‌మన్ గిల్, విరాట్ కోహ్లీ, శ్రేయస్ అయ్యర్, కేఎల్ రాహుల్, అక్షర్ పటేల్, వాషింగ్టన్ సుందర్, నితీష్ కుమార్ రెడ్డి, హర్షిత్ రాణా, సిరాజ్, అర్షదీప్ సింగ్ఆస్ట్రేలియా: ట్రావిస్ హెడ్, మిచెల్ మార్ష్, మాథ్యూ షార్ట్, అలెక్స్ క్యారీ, మ్యాట్ రెన్‌షా, కూపర్ కానోలి, మిచెల్ ఓవెన్, మిచెల్ స్టార్క్, ఆడమ్ జంపా, జేవియర్ బార్ట్‌లెట్, జోష్ హాజెల్‌వుడ్

## దిగ్గజాలకు రియల్ టెస్ట్..
## కోహ్లీ, రోహిత్ ఆడిలైడ్‌లోనైనా రాణిస్తారా..

విరాట్ కోహ్లీ , రోహిత్ శర్మ దాదాపు ఏడు నెలల విరామం తర్వాత తిరిగి అంతర్జాతీయ క్రికెట్‌లోకి అడుగుపెట్టారు. ఇప్పటికే టీ–20, టెస్ట్ ఫార్మాట్‌కు రిటైర్మెంట్ ప్రకటించిన రోహిత్, కోహ్లీ భారత్ తరపున వన్డేలు మాత్రమే ఆడుతున్నారు. ప్రస్తుతం ఆస్ట్రేలియాతో జరుగుతున్న మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌లో బరిలోకి దిగారు. అయితే పెర్త్‌లో జరిగిన తొలి వన్డేలో తీవ్రంగా నిరాశపరిచారు. ఆ మ్యాచ్‌లో జట్టు మొత్తం విఫలమైనా ఈ ఇద్దరిపైనే విమర్శలు వచ్చాయి ఈ నేపథ్యంలో ఈ రోజు (గురువారం) ఆడిలైడ్‌లో రెండో వన్డే ప్రారంభం కాబోతోంది . ఈ మ్యాచ్‌లోనైనా రాణించి విమర్శలకు చెక్ పెట్టాలని రోహిత్, కోహ్లీ కృత నిశ్చయంతో ఉన్నారు. ఆడిలైడ్‌లో కోహ్లీ రికార్డు ఘనంగా ఉంది. ఈ రోజు జరగబోయే మ్యాచ్‌లో కోహ్లీ మరో 25 పరుగులు చేస్తే ఆడిలైడ్‌లో 1000 పరుగులు చేసిన తొలి విదేశీ బ్యాటర్‌గా నిలుస్తాడు. ఇప్పటివరకు ఇక్కడ నాలుగు వన్డేలు ఆడిన కోహ్లీ రెండో సెంచరీలతో సహా 244 పరుగులు చేశాడు. ఈ రోజు మ్యాచ్‌లో కూడా రాణించాలని కృతనిశ్చయంతో ఉన్నాడు %ఆడిలైడ్ పిచ్‌లో రోహిత్ శర్మ రికార్డు మాత్రం అత్యంత పేలవంగా ఉంది .




ఇప్పటివరకు ఈ మైదానంలో ఆరు వన్డే మ్యాచ్‌లు ఆడిన రోహిత్ కేవలం 147 పరుగులు మాత్రమే చేశాడు. అందులో ఒక్క అర్ధశతకం కూడా లేదు. ఈ మైదానంలో రోహిత్ అత్యధిక స్కోరు 47 పరుగులు మాత్రమే. మరి, ఈ రోజు మ్యాచ్‌లో ఎలా రాణిస్తాడో చూడాలి. ఈరోజు జరగబోయే మ్యాచ్‌లో గెలిస్తేనే ఈ సిరీస్‌పై టీమిండియా ఆశలు సజీవంగా ఉంటాయి.

## గెలిచి.. నిలుస్తారా



అడిలైడ్: తొలి వన్డేలో చిత్తుగా ఓడిన భారత్.. ఆస్ట్రేలియాతో సిరీసను సజీవంగా ఉంచే ప్రయత్నాల్లో కఠోరంగా శ్రమిస్తోంది. ఈ నేపథ్యంలో మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో 0–1తో వెనుకబడిన శుభ్‌మన్ గిల్ సేన.. గురువారం జరిగే రెండో వన్డేలో గెలుపే లక్ష్యంగా బరిలోకి దిగనుంది. సీనియర్ బ్యాటర్లు రోహిత్ శర్మ, కోహ్లీల భవితవ్యం నిర్ణయించే సిరీస్‌గా భావిస్తుండడంతో మరోసారి అందరి దృష్టీ వీరిపైనే నెలకొంది. పెర్త్‌లో జరిగిన మ్యాచ్‌లో వీరిద్దరూ ఘోరంగా విఫలం కావడం అభిమానులను తీవ్రంగా నిరాశపర్చింది. ఆల్‌రౌండర్ల బలంపైనే ఎక్కువగా ఆధారపడ్డ టీమిండియాలో రో–కో చెలరేగితేనే సొంతగడ్డపై ఆసీసకు దీటుగా బదులివ్వగలదు. రోహిత్ కోసం యువ ఆటగాడు జైస్వాల్‌ను బెంచ్‌కే పరిమితం చేయడంపై కూడా విమర్శలు వినిపిస్తున్నాయి. వీటికి హిట్‌మ్యాన్ తన బ్యాటుతోనే సమాధానం చెప్పాల్సిన అవసరం ఎంతో ఉంది. మొదటి వన్డేలో వర్షం పలుమార్లు ఆటంకం కలిగించడంతో భారత ఇన్నింగ్స్ సాఫీగా సాగలేదు. సిరాజ్ నేతృత్వంలోని పేస్ విభాగం కూడా ఏమాత్రం ప్రభావం చూపలేకపోవడంతో.. 137 పరుగుల లక్ష్యాన్ని ఆసీస్ అలవోకగా ఛేదించింది. పేస్ ఆల్‌రౌండర్‌గా నితీశ్ కుమార్‌కు మరిన్ని అవకాశాలివ్వాలని మేనేజ్‌మెంట్ భావిస్తోంది. కుల్దీపకు తుది జట్టులో చోటివ్వాలన్న ఒత్తిడి పెరుగుతున్నా.. పరిస్థితుల దృష్ట్యా అతడు మరోసారి బెంచ్‌కే పరిమితమయ్యే అవకాశాలున్నాయి. మరోవైపు ఫుల్ జోష్‌లో ఉన్న ఆసీస్ సిరీసపై గురిపెట్టింది. ముఖ్యంగా స్టార్క్, హాజెల్‌వుడ్ తమదైన బౌన్స్‌తో మరోసారి భారత బ్యాటర్లను ముప్పుతిప్పలు పెట్టాలనుకొంటున్నారు. కెప్టెన్ మార్ష్, హెడ్, ఫిలిప్, రెన్‌షాతో బ్యాటింగ్ విభాగం బలంగానే కనిపిస్తోంది. వికెట్ బ్యాటింగ్‌కు అనుకూలం కాగా.. వాతావరణం సాధారణంగా ఉండనుంది.

## పాకిస్థాన్ క్రికెటర్ ఇంట తీవ్ర విషాదం



ఇంటర్నెట్ డెస్క్: పాకిస్థాన్ ఆల్ రౌండర్ ఆమిర్ జమాల్ ఇంట తీవ్ర విషాదం చోటుచేసుకుంది. కొన్ని గంటల క్రితమే పుట్టిన జమాల్ కుమార్తె మరణించింది. ఈ విషయాన్ని జమాలే స్వయంగా సోషల్ మీడియా వేదికగా వెల్లడించాడు. చనిపోక ముందు బిడ్డ తన చేతి వేళ్లను పట్టుకున్న ఫొటోలను షేర్ చేశాడు. 'అల్లా దగ్గరి నుంచి వచ్చి, తిరిగి అల్లానే చేరుకుంది. నిన్ను ఎక్కువ సేపు మా దగ్గర ఆపలేకపోయాను చిట్టి తల్లి. మేము నిన్ను చాలా మిస్ అవుతాము. స్వర్గంలో గొప్ప స్థితిలో నీవు ఉండాలని కోరుకుంటున్నా' అంటూ తన బేబీ ఫొటో షేర్ చేస్తూ బాధను వ్యక్తం చేశాడు. ఇక ఈ పోస్టుకు నెట్టింట్లో విపరీతమైన స్పందన వస్తోంది. బిడ్డను కోల్పోయిన బాధలో జమాల్ పెట్టిన సందేశం నెటిజన్లను కలిచి వేస్తోంది. ప్రాంతాలతో సంబంధం లేకుండా క్రికెట్ అభిమానులు జమాల్‌ను ఓదారుస్తున్నారు. జమాల్ ఇటీవలే పీసీబీ కాంట్రాక్ట్‌ను కూడా కోల్పోయాడు. ఆ బాధలో ఉండగానే అంతకు మించిన బాధాకరమైన సంఘటన తాజాగా చోటుచేసుకుంది. దీంతో జమాల్ కు ఈ కష్టాలు ఏంటంటూ.. పాక్ లోని కొందరు అతడికి మద్దతుగా కామెంట్స్ చేస్తున్నారు. ఫస్ట్ క్లాస్ కెరీర్ కూడా చాలా బాగుంది

## కఠిన సవాల్

నవీ ముంబై: ప్రపంచ కప్‌లో ఇప్పటికే హ్యాట్రిక్ పరాజయాలతో తీవ్ర ఒత్తిడిలో ఉన్న భారత మహిళల జట్టు మరో కీలక పోరుకు సిద్ధమైంది. గురువారం జరిగే మ్యాచ్‌లో న్యూజిలాండ్‌తో హర్మన్‌ప్రీత్ సేన అమీతుమీ తేల్చుకోనుంది. . ఈ మ్యాచ్ గెలిస్తే మన మహిళలకు సెమీఫైనల్ అవకాశాలు సులువు అవుతాయి. ఒక వేళ ఓడితే సమీకరణాలపై ఆధారపడాల్సివుంటుంది. దక్షిణాఫ్రికా, ఆస్ట్రేలియా, ఇంగ్లండ్ టాప్–3లో నిలిచి ఇప్పటికే సెమీస్ బెర్త్‌లను ఖరారు చేసుకోగా.. మిగిలిన ఏకైక స్థానం కోసం భారత్, న్యూజిలాండ్ పోటీపడుతున్నాయి. ఇప్పుడు ఇరుజట్లకు చెరి రెండు మ్యాచ్‌లు మిగిలున్నాయి. ఈ పరిస్థితుల్లో ఒకదాంట్లో ఇద్దరూ ముఖాముఖికి సిద్ధమవడంతో తాజా పోరుపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. ఒకవేళ వర్షం కారణంగా మ్యాచ్ రద్దయితే, భారత్ తన తర్వాతి, ఆఖరి మ్యాచ్‌లో బంగ్లాదేశ్‌ను ఓడించినా సెమీస్ చేరుతుంది. మరోవైపు సోఫీ డివైన్ సారథ్యంలోని కివీస్ జట్టు తమ చివరి పోరులో ఇంగ్లండ్‌ను ఓడించాల్సి ఉంటుంది. సోఫీతో పాటు సుజీ







బేట్స్‌లాంటి స్టార్ బ్యాటర్లున్న ఆ జట్టు ఇప్పుడు భారత్ పోరుతో తమ అవకాశాలను మెరుగుపరుచుకోవాలనుకుంటోంది. గత మూడు మ్యాచుల్లోనూ హర్మన్ సేన గెలుపు ముంగిట బోల్తా పడడం ఆందోళన కలిగించే అంశం. ముఖ్యంగా ఇంగ్లండ్‌తో మ్యాచ్‌లో ఆఖర్లో తీవ్ర ఒత్తిడిని తట్టుకోలేక చేజేతులా ఓటమిపాలైంది. అయితే స్మృతి మంధాన, హర్మన్‌ప్రీత్ ఫామ్‌లోకి రావడం శుభపరిణామం. రిచా ఘోష్, దీప్తి శర్మ, అమన్‌జోత్ మెరుగ్గానే రాణిస్తున్నారు. కానీ.. ప్రతీకా రావల్, హర్లీన్ రాణించాలి.

# బిజినెస్



## 26 వేల మార్క్ దాటిన నిఫ్టీ..

### సూచీలకు భారీ లాభాలు..

అంతర్జాతీయంగా సానుకూల సంకేతాలు దేశీయ సూచీల్లో జోష్ నింపాయి. భారత్-అమెరికా మధ్య ట్రేడ్ డీల్ కుదిరే సూచనలు, భారత్ ఎగుమతులపై అమెరికాలో సుంకాలు 50 నుంచి 15 శాతానికి దిగి వస్తాయనే అంచనాలు మదుపర్లలో విశ్వాసాన్ని పెంచాయి. దీంతో గురువారం దేశీయ సూచీలు భారీ లాభాలతో ప్రారంభమయ్యాయి. దాదాపు అన్ని రంగాలు లాభాల్లోనే కొనసాగుతున్నాయి. ముఖ్యంగా హెవీ వెయిట్ షేర్లలో కొనుగోళ్లు సూచీలను పరుగులు పెట్టిస్తున్నాయి. దీంతో ప్రస్తుతం సెన్సెక్స్, నిఫ్టీ లాభాల్లో కదలాడుతన్నాయి.గత సెషన్ ముగింపు (84, 426)తో పోల్చుకుంటే గురువారం ఉదయం 600 పాయింట్లకు పైగా లాభంతో మొదలైన సెన్సెక్స్ ఆ తర్వాత కూడా అదే జోష్‌ను కొనసాగిస్తోంది. ప్రస్తుతం ఉదయం 10:20 గంటల సమయంలో సెన్సెక్స్ 750 పాయింట్ల లాభంతో 85, 176 వద్ద కొనసాగుతోంది. 85 వేల మార్క్‌ను దాటేసింది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే సాగుతోంది. ప్రస్తుతానికి 212 పాయింట్ల లాభంతో 26, 080 వద్ద కొనసాగుతోంది. 26 వేల మార్క్‌కు పైన చలిస్తోంది %సెన్సెక్స్‌లో భారత్ ఫోర్జ్, ఇన్ఫోసిస్, సోనా బీఎల్‌డబ్ల్యూ,




ఎంఫసిస్ మొదలైన షేర్లు లాభాల్లో ఉన్నాయి మనప్పురం ఫైనాన్స్, ఎన్‌ఎమ్‌డీసీ, డిక్సన్ టెక్నాలజీస్, ఐఐఎఫ్‌ఎల్ ఫైనాన్స్ మొదలైన షేర్లు నష్టాల బాటలో కొనసాగుతున్నాయి. నిఫ్టీ మిడ్ క్యాప్ ఇండెక్స్ 379 పాయింట్ల లాభంతో ఉ ంది. బ్యాంక్ నిఫ్టీ 518 పాయింట్ల లాభంతో కొనసాగుతోంది. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి మారకం విలువ 87.89గా ఉంది.

## పసిడి ప్రియులకు గుడ్ న్యూస్..

### బంగారం ధర మరింత తగ్గింది..



ఇటీవలి కాలంలో బంగారం ధర రోజూ పెరుగుతూ సరికొత్త రికార్డులను నమోదు చేసింది. అయితే అంతర్జాతీయంగా బంగారం ఔన్స్ ధర తగ్గడంతో దేశీయంగా కూడా బంగారం ధర తగ్గుతోంది. మళ్లీ పసిడి ధరలు క్రమంగా దిగివస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఈ రోజు (అక్టోబర్ 23న) కూడా బంగారం ధరలు భారీగా తగ్గాయి. 24 క్యారెట్ల పది గ్రాముల బంగారం ధర 1, 25, 880కి చేరింది. 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. రూ. 1, 15, 390కి చేరింది ఢిల్లీలో 24 క్యారెట్ల పసిడి రేటు 10 గ్రాములకు రూ. 1, 26, 030కి చేరుకోగా, 22 క్యారెట్ల గోల్డ్‌ధర 10 గ్రాములకు రూ. 1, 15, 540కి చేరుకుంది. ఇక హైదరాబాద్, విజయవాడలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 1, 25, 880కి చేరుకోగా, 22 క్యారెట్ల 10 గ్రాముల గోల్డ్ రేటు రూ. 1, 15, 390కి చేరింది

## ఉద్యోగాల్లో ఏఐకే పెద్దపీట



న్యూఢిల్లీ: దేశంలో ఉద్యోగ నియామకా ల ముఖచిత్రం మారిపోతోంది. ఏ రంగానికి చెందిన కంపెనీ అయినా నూతన నియామకాల విషయంలో అభ్యర్థికి కృత్రిమ మేధ (ఏఐ) నైపుణ్యాల్లో పట్టు ఉ ందా, లేదా అని చూస్తున్నట్టు ప్రపంచవ్యాప్తంగా కంపెనీలకు నియామకాల సేవలందించే 'ఇండీడ్' తాజా నివేదికలో తెలిపింది. ఈ సంస్థ నివేదిక ప్రకారం గత నెల దేశీయ కంపెనీలు ప్రకటించిన ఉద్యోగాల్లో 11.7% ఉద్యోగాలకు ఏఐ నైపుణ్యాలు కావాలని కోరాయి. గత ఏడాది ఇదే కాలంతో పోలిస్తే ఇది 3.5% ఎక్కువ. ఈ ఏడాది జూన్‌తో పోల్చినా ఇది 1.1% ఎక్కువ. సింగపూర్ తర్వాత భారతీయ కంపెనీలే కొత్త ఉద్యోగుల్లో ఏఐ నైపుణ్యాలను ఎక్కువగా చూస్తున్నట్టు ఇండీడ్ సంస్థ ఆసియా-పసిఫిక్ ప్రాంత సీనియర్ ఆర్థికవేత్త కాలమ్ పికరింగ్ చెప్పారు.టెక్‌లోనే ఎక్కువ: ఉద్యోగుల్లో ఏఐ నైపుణ్యాలు కోరుతున్న కంపెనీల్లో టెక్ కంపెనీలు అగ్రస్థానంలో ఉన్నాయి. డేటా అండ్ అనలిటిక్స్ ఉద్యోగుల కోసం చూస్తు న్న కంపెనీల్లో 39% కంపెనీలు ఏఐ నైపుణ్యాలు అడుగుతున్నాయి. సాఫ్ట్‌వేర్ అభి వృద్ధి (23%), బీమా (18%), శాస్త్రీయ పరిశోధన (17%) కంపెనీలు తర్వాతి స్థానాల్లో ఉన్నట్టు ఆ నివేదిక తెలిపింది.టెక్ బిలియనీర్ ఎలాన్ మస్క్ ఉ ద్యోగాల్లో ఏఐ ప్రభావంపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఏఐ, రోబోలు భవిష్యత్‌లో మనుషులు చేసే అన్ని ఉద్యోగాలను చేస్తాయన్నారు. అపుడు పనీ పాట లేని వ్యక్తులు కూరగాయలు పెంచుకుంటూ కాలక్షేపం చేయవచ్చంటూ సోషల్ మీడియా యాప్ 'ఎక్స్,' పోస్టులో వ్యంగ్య వ్యాఖ్యలు చేశారు. టీసీఎస్, యాక్సెంచర్ వంటి ఐటీ దిగ్గజాలు వేల మంది ఉద్యోగులకు తీసి వేస్తున్న సమయంలో మస్క్ పెట్టిన ఈ పోస్టు ఐటీ ఉద్యోగులను మరింత భయపెడుతోంది.

## సత్య నాదెళ్ల వేతనం రూ.850 కోట్లు



న్యూఢిల్లీ: అమెరికన్ టెక్ దిగ్గజం మైక్రోసాఫ్ట్ సీఈఓ, తెలుగు వ్యక్తి సత్య నాదెళ్ల 2025 ఆర్థిక సంవత్సరానికి (2024 జూలై 1- 2025 జూన్ 30) రికార్డు స్థాయిలో 9.65 కోట్ల డాలర్ల పారితోషికం అందుకున్నా రు. మన కరెన్సీలో దాదాపు రూ.850 కోట్లు. 2024 ఆర్థిక సంవత్సరంలో లభించిన 7.91 కోట్ల డాలర్లతో పోలిస్తే ఆయన వేతన ప్యాకే జీ 22% పెరిగింది. కృత్రిమ మేధలో (ఏఐ) మైక్రోసాఫ్టను అగ్రగామిగా నిలబెట్టడంతోపాటు గడిచిన ఏడాది కాలంలో కంపెనీ అద్భుత పనితీరు కనబరచడంతో నాదెళ్ల ప్యాకేజీ కూడా గణనీయంగా పెరిగింది. 2025 ఆర్థిక సంవత్సరంలో మైక్రోసాఫ్ట్ ఆదాయం 15% పెరిగి 28,170 కోట్ల డాలర్లకు చేరగా.. నికర రాబడి 16% వృద్ధితో 10,180 కోట్ల డాలర్లకు చేరింది. అంతేకాదు, ఈ ఏడాదిలో మైక్రోసాఫ్ట్ షేరు ధర 23% పెరిగింది. గత ఏడాది కంపెనీ మార్కెట్ విలువ 3 లక్షల కోట్ల డాలర్ల మైలురాయికి చేరింది. యాపిల్ తర్వాత ఈ స్థాయి మార్కెట్ విలువను కలిగిన కంపెనీ ఇదే.

95 శాతానికి పైగా స్టాక్ కేటాయింపులే..

కంపెనీ ఫైలింగ్ ప్రకారం.. నాదెళ్ల వార్షిక పారితోషికంలో 95 శాతానికి పైగా (దాదాపు 8.42 కోట్ల డాలర్లు) పనితీరు ఆధారిత స్టాక్ కేటాయింపులే. అంటే, వ్యాపారాన్ని అనుకున్న లక్ష్యాలకు చేర్చినందుకుగాను కంపెనీ ఆయనకు కేటాయించిన షేర్ల విలువ అది. ఆయన కనీస వేతనం 25 లక్షల డాలర్లుగా ఉంది. మరో 0.95 కోట్ల డాలర్లు నగదు బోనస్, 1.96 లక్షల డాలర్లు ఇతర ప్రయోజనాల రూపంలో లభించాయి.

2014లో సారథ్య బాధ్యతలు

మైక్రోసాఫ్ట్ సీఈఓగా 2014లో నాదెళ్ల కంపెనీ పగ్గాలు చేపట్టారు. గడిచిన దశాబ్దానికి పైగా కాలంలో కంపెనీ పనితీరు, వ్యాపారంతో పాటు ఆయన పారితోషికం కూడా గణనీయంగా పెరుగుతూ వచ్చింది. 2015లో ఆయన వేతన ప్యాకేజీ కేవలం 1.8 కోట్ల డాలర్లు. 2022లో 5.5 కోట్ల డాలర్లకు పెరిగింది. 2025లో దాదాపు 10 కోట్ల డాలర్లకు చేరువైంది.

## ఐటీలో మళ్లీ నియామకాల జోరు

ముంబై: భారత ఇన్ఫర్మేషన్, టెక్నాలజీ (ఐటీ) రంగం క్రమంగా గాడిన పడుతోంది. నిన్న మొన్నటి వరకు అంతంత మాత్రంగా ఉన్న ప్రాజెక్టుల రాక కొద్దిగా ఊపందుకుంది. దీంతో ఐటీ కంపెనీలు మళ్లీ నియామకాలపై దృష్టి పెట్టాయి. గత ఆర్థిక సంవత్సరం (2024 -25) తొలి ఆరు నెలలతో పోలిస్తే ప్రస్తు త ఆర్థిక సంవత్సరం (2025-26) తొలి ఆరు నెలల్లో నియామకాలు 27 శాతం పెరిగాయి. కంపెనీలకు మానవ వనరుల (హెచ్‌ఆర్) సేవలు అందించే అడెకో ఇండియా ఒక నివేదికలో ఈ విషయం తెలిపింది. ఈ ఆర్థిక సంవత్సరం ద్వితీయార్ధంలో నియామకాలు మరింత జోరందుకుంటాయని ఈ సంస్థ అంచనా. ఐటీ కంపెనీలకు వచ్చే ప్రాజెక్టులు క్రమంగా పుంజుకోవడమే ఇందుకు ప్రధాన కారణం.

చిన్న నగరాలకూ వ్యాప్తి: ఐటీ కంపెనీలు గతంలో నియామకాల కోసం పెద్ద నగరాలపైనే దృష్టి పెట్టేవి. ఇప్పుడు క్రమంగా విశాఖపట్నం, ఉదయపూర్, నాగపూర్, కోయంబత్తూర్, ఇండోర్ వంటి చిన్న నగరాలపైనా దృష్టి పెడుతున్నాయి. దీంతో గత ఆర్థిక సంవత్సరం తొలి ఆరు నెలలతో పోలిస్తే, ఈ ఆర్థిక సంవత్సరం మొదటి ఆరు నెలల్లో ఈ చిన్న నగరాల నుంచి నియామకాలు 7 శాతం పెరిగినట్టు అడెకో ఇండియా నివేదిక తెలిపింది. అయినా కంపెనీలు ఇప్పటికీ బెంగళూరు, హైదరాబాద్, పుణె, ఢిల్లీ వంటి పెద్ద నగరాల నుంచే ఎక్కువ మందిని నియమించుకుంటున్నాయి. హైదరాబాద్, బెంగళూరు నగరాల్లో ఐటీ నిపుణుల కోసం గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్లు (జీసీసీ).. ఐటీ కంపెనీలతో పోటీపడుతున్నాయి.జీతాలూ పెరిగాయి: నియామకాలతో పాటు ఐటీ ఉద్యోగుల జీతాల్లోనూ ఈ ఆర్థిక సంవత్సరం తొలి ఆరు నెలల్లో 5 శాతం పెరుగుల కనిపించింది. ఐటీ, సైబర్ సెక్యూరిటీ, డేటా సైన్స్ వంటి ప్రత్యేక డొమైన్స్‌లో అవసరమైన నైపుణ్యాలు దొరకడం ఇప్పుడు కంపెనీలకు పెద్ద సమస్యగా మారింది. భారీ జీతాలు ఇస్తామన్నా సరైన నిపుణులు దొరకడం లేదు. ఈ డొమైన్లలో పట్టున్న నిపుణుల కొరత ప్రస్తుతం 45 నుంచి 50 శాతం వరకు ఉ న్నట్టు పరిశ్రమ వర్గాలు చెబుతున్నాయి. దాదాపు యాభై ఐటీ కంపెనీల ఆర్థిక ఫలితాల ఆధారంగా ఈ నివేదిక రూపొందించినట్టు అడెకో ఇండియా తెలిపింది.


నిన్న మొన్నటి వరకు ఐటీ కంపెనీలు ఫ్రెషర్ల నియామకాలు చాలా వరకు పక్కన పెట్టాయి. ప్రధాన కంపెనీలు కూడా ఇచ్చిన ఆఫర్లను సైతం ఏదో ఒక పేరుతో పక్కన పెట్టేవి. ఈ ఏడాది



ఏప్రిల్ నుంచి పరిస్థితి కొద్దిగా మారింది. గత ఆర్థిక సంవత్సరం (2024-25) తొలి ఆరు నెలలతో పోలిస్తే, ఈ ఆర్థిక సంవత్సరం ప్రథమార్థంలో కంపెనీలు ఫ్రెషర్ల నియామకాలు 25 శాతం పెంచినట్టు అడెకో తెలిపింది. అయితే కంపెనీలు గతంలోలా అల్లాటప్పా కాలేజీలకు వెళ్లడం లేదు. మంచి పేరు ప్రతిష్ఠలున్న ఇంజనీరింగ్, టెక్నికల్ సంస్థలకు వెళ్లి ఫ్రెషర్లను తీసుకుంటున్నట్టు అడెకో ఇండియా డైరెక్టర్ సంకేత్ చెంగప్ప చెప్పారు. అది కూడా అన్ని విభాగాల వారికి కాకుండా కృత్రిమ మేధ (ఏఐ), క్లౌడ్ కంప్యూటింగ్, సైబర్ సెక్యూరిటీ, డేటా సైన్స్ వంటి డొమైన్లలో ప్రాక్టికల్ నైపుణ్యాలు ఉన్న ఫ్రెషర్లకు మాత్రమే ఆఫర్ లెటర్లు ఇస్తున్నాయి. దీనికి తోడు గతంలోలా ఆఫర్ లెటర్లు ఇచ్చి శిక్షణ ఇవ్వడం కాకుండా తమకు అవసరమైన డొమైన్లలో కాలేజీల్లోనే శిక్షణఇచ్చి మరీ జాబ్స్‌లోకి తీసుకుంటున్నాయి.

## అమెజాన్‌కు షాక్..

### ముగ్గురు డైరెక్టర్లపై నాన్ బెయిలబుల్ వారెంట్..



ఒక ఫోన్‌కు బదులు మరో ఫోన్ డెలివరీ చేసిన కేసులో ముగ్గురు అమెజాన్ డైరెక్టర్లపై నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ అయింది. బెంగళూరులోని ఇద్దరు, పాట్నాలోని ఒక డైరెక్టర్‌పై నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ అయింది. కర్నూలు జిల్లా కన్స్యూమర్ ఫోరం ఈ మేరకు తీర్పు నిచ్చింది. ఇంతకీ సంగతేంటంటే.. కొన్నిరోజుల క్రితం వీరేష్ అనే కస్టమర్ అమెజాన్‌లో రూ.80 వేలు చెల్లించి ఐఫోన్ 15 ప్లస్ ఆర్డర్ చేశాడు. డెలివరీ సమయంలో అతడికి ఊహించని షాక్ తగిలింది.ఐఫోన్ 15 ప్లస్‌కు బదులు ఐక్యూ ఫోన్ డెలివరీ అయింది. దీంతో అమెజాన్ కస్టమర్ కేర్‌కు బాధితుడు వీరేష్ ఫోన్ చేసి విషయం చెప్పాడు. వారి నుంచి ఎలాంటి స్పందన రాలేదు. పలు మార్లు ఫోన్ చేసి చెప్పినా వాళు పట్టించుకోలేదు. వీరేష్ తన వద్ద ఉన్న ఆధారాలతో కన్స్యూమర్ ఫోరమ్‌ను ఆశ్రయించాడు. ఈ కేసుపై కొన్ని రోజుల క్రితం కన్స్యూమర్ ఫోరమ్ విచారణ జరిపింది. వెంటనే ఐఫోన్ డెలివరీ ఇవ్వాలని, లేని పక్షంలో రూ.80వేలు రీఫండ్‌తోపాటు రూ.25వేలు జరిమానా చెల్లించాలని తీర్పునిచ్చింది.దీనిపైనా అమెజాన్ నుంచి ఎటువంటి స్పందన రాలేదు. దీంతో ఆగ్రహించిన కన్స్యూమర్ ఫోరమ్ ముగ్గురు అమెజాన్ డైరెక్టర్లపై నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేస్తూ తీర్పు నిచ్చింది.

TGTEL/25/A0348 TITLE: Sandhesham Times 3-82,Ananthagiri, Singavaram, SURYAPET, Telangana,508 206 Gmail : sandeshamtimes@gmail.com Website:https://sandeshamtimes.com Publisher Press (Name & Address) SUNDAY PRINTING PRESS 3-4297,SARASWATHI COMPLEX, SVN COLONY, GUNTUR, ANDHRA PRADHESH-522 006